జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 7 సంచిక 161 | హైదరాబాద్, ఆగష్టు 24 గురువారం 2023 | 8 పేజీలు | వెల: 5.00




## ఇస్రో శాస్త్రవేత్తలకు కేసీఆర్ అభినందనలు..

హైదరాబాద్ : చంద్రయాన్-3 ప్రయోగం సంపూర్ణ విజయాన్ని సాధించడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. చంద్రుని దక్షిణ ధ్రువం మీదకు ల్యాండర్ మాడ్యూల్‌ను చేర్చిన మొట్టమొదటి దేశంగా ప్రపంచ అంతరిక్ష పరిశోధన రంగంలో భారతదేశం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇది ప్రతీ భారతీయుడు గర్వించదగ్గ సందర్భం. ఇస్రో శాస్త్రవేత్తలకు, ప్రయోగం విజయవంతం కావడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందనలు. చిరకాల ఆకాంక్ష నెరవేరిన సందర్భంలో యావత్ భారతదేశ ప్రజలకు ఇది పండుగ రోజు. భవిష్యత్‌లో ఇస్రో చేపట్టే అంతరిక్ష పరిశోధనలకు, ప్రయోగాలకు చంద్రయాన్-3 విజయం గొప్ప ప్రేరణను ఇస్తుంది. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, దేశ కీర్తి ప్రతిష్టలను మరింతగా పెంచే దిశగా అంతరిక్ష పరిశోధన రంగంలో ఇస్రో తన విజయ పరంపరను కొనసాగించాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు.

# జయహో భారత్..

## చంద్రుడి దక్షిణధృవంపై తిరంగా రెపరెపలు

### విజయవంతమైన చంద్రయాన్-3.. చంద్రుడిపై ల్యాండింగ్

నెల్లూరు: చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైంది. జాబిల్లిపై భారత్ జెండా పాతింది. అంతరిక్ష చరిత్రలో ఇస్రో సరికొత్త రికార్డు సృష్టించింది. చంద్రయాన్-3 జాబిల్లిపై అడుగుపెట్టింది. చంద్రుడి దక్షిణ ధృవంపై చంద్రయాన్-3 సురక్షితంగా ల్యాండ్ అయింది. 40 రోజులు ప్రయాణించి చంద్రయాన్-3 జాబిల్లిపై దిగింది. ఇప్పుడు 'వాట్ నెక్ట్స్' అనే ప్రశ్న చాలామందిలో ఉత్సుకత రేకెత్తిస్తోంది. ఇంకొన్ని గంటల్లో ల్యాండర్‌లోని రోవర్ బయటకు వచ్చి పరిశోధనలు చేస్తుందని ఇస్రో చీఫ్ ఎస్.సోమనాథ్ తెలిపారు. వెంటనే ల్యాండర్ నుంచి రోవర్ ఎందుకు బయటకు రాదంటే.. 10 మీటర్ల ఎత్తు నుంచి ల్యాండర్ కిందికి జారిపడినప్పుడు ఆ తాకిడికి పైకి లేచిన చంద్రధూళి సర్దుకోవడానికి కొన్ని గంటలు పడుతుంది. అంతా సద్దుమణిగాక.. ల్యాండర్‌లోని రోవర్ బయటకు వస్తుంది. అప్పుడు ఆ రెండూ పరస్పరం ఫొటోలు తీసుకుని భూమికి పంపుతాయి. రెండూ సురక్షితంగా ఉన్నాయనడానికి ఆ ఫొటోలే నిదర్శనం. దీంతో చంద్రయాన్-3 పూర్తిగా సఫలమైనట్టు లెక్క. చంద్రయాన్-3 కోసం ఇస్రో రూ.615 కోట్లు ఖర్చు చేసింది. 3.84 లక్షల కిలోమీటర్లు ప్రయాణించి జాబిల్లిపై చంద్రయాన్-3 దిగింది. చంద్రుడి ఉపరితలాన్ని చంద్రయాన్-3 క్షుణ్ణంగా పరిశీలించనుంది. చంద్రుడి నిర్మాణం, పరిమాణం, వాతావరణంపై అధ్యయనం చేయనుంది. (మిగతా 2లో..)




## నెహ్రూజీ కలల సాకారమే చంద్రయాన్-3 విజయం: రాహుల్



చంద్రయాన్-3 విజయవంతం కావడంపై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు. చంద్రుని విజయయాత్ర వెనుక తొలినాళ్ల నుంచి చేసిన గర్వించదగిన కృషి, దృఢదీక్ష, విజన్ ఉందని అన్నారు. స్వతంత్ర భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు ఉన్న శాస్త్రీయ దృక్కోణమే భారత పరిశోధనా సంస్థకు పునాది వేసిందని అన్నారు. ఇందుకోసం తొలినాళ్ల నుంచి చేసిన కృషి ఫలితమే ఈరోజు చంద్రయాన్-3 విజయమని ఆయన ట్వీట్ చేశారు. నెహ్రూజీ కన్న కలలకు సాకారంగానే అంతరక్ష రంగంలో భారత్ వెలుగులీనుతోందనే శీర్షికతో నాటి కృషిని వివరించే ఫోటోను తన ట్వీట్‌కు రాహుల్ జోడించారు. ఐస్రోను 1962లో పండిట్ జహహర్ లాల్ నెహ్రూ స్థాపించారని, ఆర్యభట్ ఉపగ్రహాన్ని 1975 ఏప్రిల్ 19న ప్రయోగించారని, 1984లో రాకేష్ శర్మ అంతరిక్షలో అడుగుపెట్టిన తొలి భారతీయుడని, 2008 అక్టోబర్ 1న చంద్రయాన్-1 లాంఛ్ అయ్యిందని, మార్స్ ఆర్బిటర్ మిషన్ అయిన మంగళ్‌యాన్ మిషన్ 2013 నవంబర్ 1న లాంఛ్ అయ్యిందని ఆ ట్వీట్‌లో రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## ల్యాండర్ విక్రమ్ తీసిన జాబిల్లి చిత్రాలు..



# వరాల చంద్రుడు..

## మెదక్ ప్రజలు కోరినవన్నీ ఇచ్చిన సీఎం కేసీఆర్



మెదక్ : పోయిన ఎన్నికల్లో మెదక్ వచ్చినప్పుడు నేను ఒకటే మాట మీతో మనవి చేయడం జరగింది. పద్మ నా బిడ్డ, ఆమె అడిగితే నేను ఏదీ కూడా కాదనే పరిస్థితి ఉండదు. దాని ఫలితమే ఇంద్ర భవనం లాంటి కలెక్టరేట్, ఎస్పీ ఆఫీసు ఇవ్వాల చూస్తున్నారు. ఉద్యమంలో నాతో పాటు కలిసి ఉండి.. ఇవ్వాల్టి వరకు మనతో కలిసి ఉన్న బిడ్డ పద్మక్క. ఇప్పుడే నన్ను ఆమె కోరింది. మెదక్ పట్టణంలో రోడ్లు చిందరవందరగా అయ్యాయి. వాటిని బాగు చేసుకోవాలే.. పంచాయతీలకు కూడా నిధులు కావాలనే అడిగింది. రామాయంపేట రెవెన్యూ డివిజన్ కావాలని అడిగింది. మీకు ఎల్లుండి సాయంత్రంలో లోగా శాంక్షన్ చేసి జీవో కూడా పంపిస్తానని మాట ఇస్తున్నా. - కేసీఆర్రామాయంపేటలో డిగ్రీ కాలేజీ కూడా కావాలని కోరారు. అది కూడా మంజూరు చేస్తున్నా. మెదక్‌కు రింగ్‌రోడ్డు కూడా మంజూరు చేస్తున్నా.. (మిగతా 2లో..)

## ప్రపంచ దిగ్గజ సంస్థ గోల్డ్‌మెన్ సాక్స్ హైదరాబాద్‌లో భారీ విస్తరణ

హైదరాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఇప్పటికే తమ కార్యకలాపాలు ప్రారంభించిన గోల్డ్‌మెన్ సాక్స్ భారీ విస్తరణ దిశగా అడుగులేస్తోంది. హైదరాబాద్‌లో రెట్టింపు సిబ్బందితో తమ కార్యకలాపాలు విస్తరించనున్నట్లు గోల్డ్‌మెన్ సాక్స్ ప్రకటించింది. న్యూయార్క్ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో గోల్డ్‌మెన్ సాక్స్ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ భేటీ అనంతరం కంపెనీ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అదనంగా 2 వేల మంది నిపుణులకు ఉపాధి కల్పించనుంది. సంస్థ విస్తరణతో హైదరాబాద్ మరింత బలోపేతమవుతుందని కేటీఆర్ అన్నారు. బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ రంగాల్లో మరింత బలోపేతం అవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. హైటెక్‌సిటీలోని సలార్‌పురియా సత్వ నాలెడ్జ్ సిటీలో ఏర్పాటు చేసిన గోల్డ్‌మెన్ సాక్స్ ఆఫీస్‌ను మంత్రి కేటీఆర్ ఇప్పటికే ప్రారంభించారు.




మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

# వరాల చంద్రుడు..

(మొదటిపేజీ తరువాయి)

అదేవిధంగా, ఏడు పాయల టెంపుల్ దుర్మగామాత దగ్గర గతంలో ప్రకటించినటువంటి టూరిజం ప్యాకేజీలో వంద కోట్ల రూపాయలు కావాలని అడిగారు.. దానికి కూడా మంజూరు ఇస్తున్నా.. కౌడిపల్లిలో కూడా డిగ్రీ కాలేజీ అడిగారు. దానికి కూడా మంజూరు చేస్తున్నా.. మెదక్ జిల్లాలో ప్రతి పంచాయతీకి నిధులుమంజూరు చేస్తున్నా.. అదేవిధంగా.. నాలుగు మున్సిపాలిటీలకు నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ కు తలా 25కోట్లు.. మెదక్ మున్సిపాలిటీకి 50 కోట్లు మంజూరు చేస్తున్నాం. ఈ ఫండ్స్‌తో పనులన్నీ చేయాలని చెబుతున్నా.ఇగ ఇప్పుడు మీ పని అయిపోయింది.. ఇగ నాపని ఉన్నది.. మిమ్మల్నందరినీ కోరేది ఒక్కటే.. ఎవరూ ఆగమాగం కావద్దు.. పంట కోతలయినంక గంగెద్దు వారు వచ్చినట్టు వస్తుంటరు. ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఒక్క చాన్స్ ఇవ్వాలని కాంగ్రెస్ వారు కోరుతున్నారు. ఇప్పటికే వారికి చాలా చాన్స్‌లు ఇచ్చినం.. ఎవరూ గణపురం కాల్వలను బాగు చేయలే.. అప్పుడు తుమ్మ చెట్ల మొలిచినయ్.. మనం గణపురం కాల్వలు బాగుచేస్కున్నమ్. 40లక్షల ఎకరాల దాకా నీరు అందుతోంది. మంచిగ పంటలు పండుతున్నయ్.. గణపురం ఆయకట్టు కింద ఒక గుంట కూడా దెబ్బతినకుండా పంటలు పండిస్తున్నమ్.తెలంగాణ రాకముందు చెట్టుకొక్కరు గుట్టకొకరు అయ్యారు. అందరం బాధపడ్డాం. రైతులను బాగు చేయాలనే సంకల్పం తీసుకుని దానికి తగ్గట్టు పనులు చేసుకుంటూ వచ్చినం. రైతుబంధు, రైతు బీమాతో రైతులకు మేలు చేసినం. కాళేశ్వరం జలాలతో పంటపొలాలకు నీళ్లు పారుతున్నయ్.

కేసీఆర్ సీఎం కావడం వల్లే మెదక్ జిల్లా సాధ్యమయ్యింది: మంత్రి హరీశ్‌రావు

మెదక్ జిల్లా కావాలనేది కొన్ని దశాబ్దాల కల.. ఆనాడు ప్రధాని ఇందిరాగాంధీ మాట ఇచ్చారు. ఏండ్లు గడిచాయి కానీ జిల్లా కల నెరవేరలేదు. ఇప్పుడు సీఎం కేసీఆర్ మాట ఇచ్చారు. అది కొన్ని రోజుల్లోనే నేరవేరింది. జిల్లా పోలీసు ఆఫీసు, కలెక్టరేట్ భవన సముదాయం, మెడికల్ కాలేజీ, రైలు అన్నీ మెదక్‌కు వచ్చాయి. ఇవన్నీ కేసీఆర్ సీఎం కావడం వల్ల మాత్రమే సాధ్యమయ్యాయని మంత్రి హరీశ్‌రావు అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పదికి పది మందిని గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇద్దామన్నారు. మరోసారి సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని మంత్రి హరీశ్ కోరారు.

# జయహో భారత్..

(మొదటిపేజీ తరువాయి)

14 రోజుల పాటు చంద్రుడిపై రోవర్ ప్రజ్ఞాన్ పరిశోధనలు కొనసాగనున్నాయి. చంద్రుడి దక్షిణ ధృవంపై అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. ఇటీవల చంద్రుడి దక్షిణ ధృవంపై ల్యాండింగ్‌లో రష్యా విఫలమైంది. చంద్రుడిపై ఇప్పటి వరకు 12 దేశాల నుంచి 141 ప్రయత్నాలు జరిగాయి. చంద్రయాన్-3 ఘన విజయంపై దేశవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. ఇస్రో దక్షిణ ధ్రువాన్ని ఎంచుకోవడానికి ప్రధాన కారణం అక్కడ నీటి జాడలు ఉన్నట్టు భావిస్తుండడమే. ఆ ప్రాంతంలో మంచు స్ఫటికాల రూపంలో నీటి నిల్వలున్నాయని నాసా కూడా గుర్తించింది. దక్షిణ ధ్రువంపై గురుత్వాకర్షణ కూడా చాలా తక్కువగా ఉంటుంది. అక్కడ వెలుతురు లేకపోవడంతో ఉష్ణోగ్రతలు మైనస్‌లో ఉంటాయి. కాబట్టి అక్కడ నీరు ఉండే అవకాశం ఉంటుంది. ఇస్రో అంచనా ప్రకారం అక్కడ పది కోట్ల టన్నుల మేర నీరు ఉండొచ్చు. నీరు ఉన్న చోట మనిషి నివసించగలడు. కాబట్టి భవిష్యత్తులో చంద్రునిపై పరిశోధనలకు ఇది ఎంతగానో ఉపయోగపడనుంది. ఇక్కడ రాళ్లు, శిలలు తక్కువగా ఉంటాయి. దీంతో ల్యాండర్ దిగడానికి కూడా ఈ ప్రాంతం అనుకూలంగా ఉంటుంది. ఇస్రో అంచనా వేసినట్టుగానే ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధృవంలో సురక్షితంగా దిగింది.

## దివ్యాంగులకు బాసటగా పెన్షన్ పెంపు: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 23, ప్రజాపాలన : ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న 3 వేల 16 రూపాయల ఆసరా పెన్షన్ను 4 వేల 16కు పెంచి దివ్యాంగులకు బాసటగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రితో కలిసి దివ్యాంగుల ఆసరా పెన్షన్ లబ్దిదారులకు పెరిగిన పెన్షన్ సంబంధిత ప్రొసీడింగ్స్ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు బాసటగా నిలిచి అందిస్తున్న 3 వేల 16 రూపాయల ఆసరా పెన్షన్ ను మంచిర్యాల జిల్లా వేదికగా 4 వేల 16 రూపాయలకు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత ప్రొసీడింగ్స్ను లబ్దిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో ప్రస్తుతం దాదాపు 1.5 కోట్ల రూపాయలు అందించడం జరుగుతుందని, పెరిగిన పెన్షన్తో దాదాపు 2 కోట్ల రూపాయలు ప్రతి నెల లబ్దిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 12 వేల 336 మందికి ప్రతి నెల ఒక్కొక్కరికి 4 వేల 16 రూపాయల ఆసరా పెన్షన్ అందించడం జరుగుతుందని, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని దండేపల్లి మండలంలో 978 మంది, హాజీపూర్ మండలంలో 588 మంది, లక్షెట్టిపేట మండలంలో 647 మంది, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 300 మంది, మంచిర్యాల మున్సిపల్ పరిధిలో 1 వేయి 407 మంది, నస్పూర్ 784 మంది మొత్తంగా 4 వేల 704 మంది లబ్దిదారులకు పెరిగిన పెన్షన్ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా పొందిన పెన్షన్ను పిల్లల చదువులకు, గృహ అవసరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, దివ్యాంగుల ఆసరా పెన్షన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఎస్ రాములు జన్మదినోత్సవ వేడుక...

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): సామాజిక తత్వవేత్త బి ఎస్ రాములు 75 జన్మదిన సభ సుప్రసిద్ధ రచయితలు , సాహితీ వేత్తలతో, సాహిత్యాభిమానులతో కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా బి ఎస్ రాములు వెలువరించిన ఆరు పుస్తకాలు 1. జీవన గమనం2. కొత్త కోరికలు కథల సంపుటి, 3. బౌద్ధం సోషలిజం మార్క్సిజం అంబేద్కరిజం, 4. భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు, దరకమే ఐక్యవేదిక సృష్టించడమా దళిత బహుజన సాహిత్య యుగం , గతితర్కం అంబేద్కరిజం మార్క్సిజం. ఆవిష్కరించారు. అందరి ఇల్లు తో ప్రసిద్ధులైన డాక్టర్ సూర్య ప్రకాశ్ సభను ప్రారంభించగా, ఈ కార్యక్రమంలో కాలువ మల్లయ్య, ఆడెపు లక్ష్మి పతి, నేటినిజం సంపాదకులు బైస దైవదాస్, నాళేశ్వరా శంకరం, పద్మ పీఠం ఎడిటర్ కొక్కుల భాస్కర్, యం అనంతయ్య, జాజుల గౌరి, ప్రొఫెసర్, టి వెంకట రాజయ్య, రుద్రశంకర్ తదితరులు పుస్తకాలు ఆవిష్కరించి ప్రసంగించారు.







## చేవెళ్లలో 26 న జరగబోయే సభ ప్రాంగాన్ని సమీక్షించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



చేవెళ్ల ఆగస్టు 23,(ప్రజాపాలన): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేవీర్ గ్రౌండ్లో ఈ నేల 26 న జరగబోయే కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు సమీక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు నెలల్లో జరగనున్న ఎలక్షన్లో భాగంగా చేవెళ్ల అసెంబ్లీ ఎస్సీ రిజర్వేషన్ అవడంతో, ఎస్టీ ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించనున్నారు. ఈ సందర్భంగా చేవెళ్లలో జరగబోయే భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, బిజెపి బిఆర్ఎస్ పార్టీల నుండి ముఖ్య నాయకులు పార్టీలో చేరనున్నారు. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ టిపిసిసి కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి చేవెళ్ల నియోజవర్గం సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం పామేనా భీమ్ భరత్ షాబాద్ దర్శన్ చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి పిఏ సి ఎస్ ఛైర్మెన్ దేవర వెంకటరెడ్డి వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పోల్గిన్నారు.

## పులాజి బాబా జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 23 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఈ నెల 29, 30 తేదీలలో జిల్లాలో నిర్వహించనున్న పరమహంస సద్గురు పూలాజి బాబా జయంతి ఉత్సవాలను అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమదాయంలో గల జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సిద్ధ మహాయోగ పీఠ ధర్మ సేవాసమితి సభ్యులతో కలిసి పూలాజి బాబా జయంతి ఉత్సవాల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పులాజి బాబా జయంతి ఉత్సవాలను అందరూ కలిసి సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు**

ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 23 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. జిల్లాలో గ్రంథాలయాల



అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ఇందులో భాగంగా 9 శాఖా గ్రంథాలయాలకు పాఠకులకు సరిపడా పుస్తకాలు, దినపత్రికలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కొరకు అవసరమైన పుస్తకాలను తెప్పించడం జరిగిందని, త్వరలో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా గ్రంథాలయం కార్యాలయాన్ని ప్రారంభించుకొని అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, 2023-24 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ లో పేర్కొన్న విధంగా నిబంధనల మేరకు నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి, సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల తయారీ పై అవగాహన

**జాతీయ హరిత దళం అధికారి విద్యాసాగర్**



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 23 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బుధవారం జాతీయ హరిత దళం, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల తయారు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ హరితగలం ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్ పాల్గొని విద్యార్థులకు వినాయకుల తయారీతో కలిగే ప్రయోజనాలను వివరించారు. మట్టి వినాయకుని తయారు చేసే 21 ఔషధ గుణాలు ఉన్న ఆకులతో భక్తితో పూజలు చేయడం ద్వారా సంస్కృతిని కాపాడుకోవచ్చని అన్నారు. గణేష్ పండుగను సమాజ పండుగ జరుపుకుంటామని, ఈ పండగ పర్యావరణ సమస్యలను పరిష్కరించడంలో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి వినాయక చవితి రోజు స్వయంగా తయారు చేసుకున్న మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. అనంతరం సుమారు 200 మంది విద్యార్థులు మట్టి ప్రతిమలను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్, కార్యక్రమ పాఠశాలకు ఆర్డినేటర్ ధర్మపురి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు ప్రమోద్ కుమార్, ఉమా బాల, ఉషారాణి,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 సాఫ్ట్ లాండింగ్ తో యువకుల సంబరాలు



శంకరపట్నం ఆగస్టు 23 ప్రజాపాలన రిపోర్టర్: భారతీయులకు గర్వకారణమైన చంద్రాయన్-3 జాబిల్లి దక్షిణ ధ్రువం గగనతలంపై సాఫ్ట్ ల్యాండింగ్ అవ్వడం పట్ల శంకరపట్నం మండల కేంద్రంలో యువకులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఇస్రో శాస్త్రవేత్తల మరో అరుదైన విజయంగా అభివర్ణిస్తూ బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొంగోని అభిలాష్, గుర్రం శ్రీనివాస్, చిరంజీవి, అనిల్, మనిసాయి, హరీష్, అక్షయ్ ఆదర్శ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అక్కడ అలా... ఇక్కడ ఇలా

హైదరాబాద్, ఆగస్టు 23, :తెలంగాణలో నీటి పారుదల సౌకర్యం పెరగడంతో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే తెలంగాణలోనే వరి సాగు విస్తీర్ణం అధికంగా పెరిగింది. పంటల ఉత్పత్తి కూడా అధికమవుతోంది. వరి, నూనె గింజల సాగు కూడా పెరిగింది. గతంతో పోలిస్తే రెండు పంటల సాగు విస్తీర్ణం 4.65 లక్షల హెక్టార్లు పెరిగింది. కాగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పంటల సాగు విస్తీర్ణం గతంతో పోలిస్తే తగ్గిపోయింది. ఏకంగా 7.01 లక్షల కేంద్ర వ్యవసాయ శాఖ హెక్టార్ల మేర తగ్గిపోయింది. కేంద్ర వ్యవసాయ శాఖ విడుదల చేసిన గణాంకాల ఆధారంగా ఈ విషయం వెల్లడైంది. ఈ నెల 18వ తేదీ వరకు సేకరించిన గణాంకాలను వ్యవసాయ శాఖ అధికారులు తాజాగా వెల్లడించారు. తెలంగాణలో ఈ వానాకాలం(ఖరీఫ్) సీజన్‌లో తెలంగాణలో రెండు పంటల సాగు విస్తీర్ణం గతంతో పోలిస్తే 4.65 లక్షల హెక్టార్ల మేర పెరిగింది. నాలుగు పంటల సాగు 1.92 లక్షల హెక్టార్ల మేర తగ్గింది. తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం రాష్ట్రంలో వరి, నూనెగింజల సాగు రెండేళ్ల కంటే ఈ ఏడాది పెరిగినట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే వరి 4.42 లక్షల హెక్టార్లు, నూనెగింజలు 0.23 లక్షల హెక్టార్ల మేర పెరిగినట్లు వెల్లడించారు. పప్పు దినుసులు, చిరుధాన్యాలు, చెరకు, పత్తి సాగు కాస్త తగ్గింది.దేశ వ్యాప్తంగా వరి సాగు విస్తీర్ణం 15 లక్షల హెక్టార్ల మేర పెరగగా.. అందులో 30 % వాటా తెలంగాణదే. ఇందులో తెలంగాణ దేశంలోనే మెదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో బిహార్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్‌లు ఉన్నాయి. రాష్ట్రంలో గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే పప్పు దినుసుల సాగు 0.37, చిరుధాన్యాలు 0.01, చెరకు 0.08,పత్తి 1.46 లక్షల హెక్టార్ల మేర తగ్గింది. పప్పు దినుసుల సాగు అయిదేళ్ల కనిష్ఠానికి పడిపోయింది. కంది, మినుములు, పెసల సాగు విస్తీర్ణం బాగా తగ్గింది. చిరుధాన్యాల సాగు గత రెండేళ్ల కంటే తగ్గింది. చెరకు సాగు గత ఏడాది కంటే తగ్గింది. పత్తి గత మూడేళ్ల కంటే తగ్గింది. మొక్కజొన్న పరిస్థితి గత ఏడాది కంటే కాస్త మెరుగ్గా ఉంది.ఏపీలోసాగు విస్తీర్ణం గతం కన్నా తగ్గింది. ప్రస్తుత వానాకాలం (ఖరీఫ్)లో పంటల సాగు విస్తీర్ణం గతంతో పోలిస్తే 7.01 లక్షల హెక్టార్ల మేర తగ్గిపోయింది. తాజాగా విడుదలైన గణాంకాల ప్రకారం గత ఏడాదితో పోలిస్తే వరి సాగు విస్తీర్ణం 1.53 లక్షల హెక్టార్లు తగ్గింది. పప్పు దినుసులు 0.45, చిరుధాన్యాలు 0,17 , నూనె గింజలు 2.66, చెరకు 0.10, పత్తి 2.10 లక్షల హెక్టార్ల మేర తగ్గినట్లు వెల్లడైంది. రాష్ట్రంలో వరి విస్తీర్ణం అయిదేళ్ల కనిష్ఠానికి పడిపోయింది. ఏకంగా 2.72 లక్షల హెక్టార్ల సాగు విస్తీర్ణం తగ్గింది. అదే విధంగా కంది 0.52, మినుములు 0.08, పెసలు 0.07, నూనె గింజలు 2.42, వేరు సెనగ 2.38, నువ్వులు 0.11, పత్తి 1.24 లక్షల హెక్టార్ల విస్తీర్ణం తగ్గిపోయింది. పొద్దుతిరుగుడు విస్తీర్ణం గత రెండేళ్ల కంటే 0.04 లక్షల హెక్టార్లు పడిపోయింది. ఆముదం సాగు మాత్రం సాధారణం కంటే కాస్త పెరిగింది.

## పార్టీ పునరుద్ధరణకు ప్రస్తుత కమిటీని రద్దు చేసిన తెలంగాణ ప్రజల పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జస్టిస్ చంద్ర కుమార్..

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):పార్టీని పునరుద్ధరించడానికి ప్రస్తుత కమిటీని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు వ్యవస్థాపక అధ్యక్షులుజస్టిస్ చంద్ర కుమార్. బుధవారం హైదరాబాదులోని పంజాగుట్ట పార్టీ ఆఫీసులో జరిగిన తెలంగాణ ప్రజల పార్టీ సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ జిల్లా కమిటీలు, మండల కమిటీలుఏర్పాటు చేయలేదని పార్టీ బలాన్ని అంచనా వేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పోటీ చేయరాదనిఅభిప్రాయపడ్డారు.పార్టీ కార్యవర్గ సభ్యుల పని విధానం పై అనేక ఆరోపణలు వచ్చాయని,అన్ని విషయాలు లోతుగా చర్చించి పార్టీని పునరుద్ధరించడానికి ప్రస్తుత కమిటీని రద్దు చేయాలని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయరాదని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. 2018 లోని పార్టీ సభ్యులు పార్టీని పునరుద్ధరించడానికి కొత్త కమిటీని ఎన్నుకోవడానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వర్జిన్ కోకోనట్ ఆయిల్తో చిన్నారులకు అత్యుత్తమ పోషణ



మేడిపల్లి, ఆగస్టు23 (ప్రజాపాలన ప్రతినిధి):చిన్నారులకు అత్యుత్తమ పోషణను పారాచూట్ అడ్వాన్స్డ్ వర్జిన్ కోకోనట్ ఆయిల్ అందించనుందని మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సోమశ్రీ బోస్ అవస్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా చక్కని సంరక్షణ, పోషణకు మారుపేరుగా ఉన్న పారాచూట్ అడ్వాన్స్డ్ ఇప్పుడు బేబీ శ్రేణిని సగర్వంగా ఆవిష్కరించిందన్నారు. ఏళ్ల తరబడి మహిళలకు నమ్మకమైనదిగా ఉన్న పారాచూట్ ఇప్పుడు శిశువుల సంరక్షణను కూడా అందిస్తోందన్నారు. నవజాత శిశువులకు సురక్షితమైనదిగా పేర్కొన్నారు. ఈ ఉత్పత్తులు ఆరు రకాలు అవి మసాజ్ ఆయిల్, పోషణతో కూడిన సబ్బు, షాంపూ, లోషన్, క్రీమ్, రిఫ్రెషింగ్ పౌడర్లు ఉన్నాయన్నారు. ఇవి శిశువుల సున్నితమైన చర్మానికి సరైన సంరక్షణను అందించడానికి రూపొందించామని తెలిపారు. అన్ని ఉత్పత్తులు వంద శాతం వర్జిన్ కోకోనట్ ఆయిల్ గుణాలతో సమృద్ధిగా ఉంటాయన్నారు. వీటిలో కొన్ని పోషకాలు సహజ మూలాలు తల్లి పాలలో కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బ్రాండ్ (పారాచూట్ అడ్వాన్స్డ్) స్వచ్ఛతను కలిగి ఉంటుందన్నారు. పారాచూట్ అడ్వాన్స్డ్ బేబీ మసాజ్ ఆయిల్ శిశువుల ప్రత్యేకమైన ఎదుగుదల, అభివృద్ధి అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించబడిందన్నారు. ఈ ఉత్పత్తితో రోజువారీ మసాజ్ చక్కని బరువు, ఎత్తు, బలమైన ఎముకలు, కండరాలు పెరగటం వంటి మూడు ముఖ్య సూచికలకు అండగా ఉంటుందన్నారు. వంద శాతం వర్జిన్ కోకోనట్ ఆయిల్ సుసంపన్నమైన స్పర్శ, కొబ్బరి పాలు, లేత కొబ్బరి నీరు వంటి ఇతర సహజ పదార్థాల గుణాలతో, పారాచూట్ అడ్వాన్స్డ్ బేబీ శ్రేణి సున్నితమైన సమతుల్యతను కలిగి ఉంటుందన్నారు. ఇది మీ శిశువు సంపూర్ణ పెరుగుదల, అభివృద్ధికి భరోసా ఇస్తుందన్నారు. ప్రతీ ఉత్పత్తి డాక్టర్ సర్టిఫికెట్ పొంది శిశువులకు సురక్షితమైనదిగా ఉందన్నారు. ప్రారంభం నుంచి మీ శిశువు అవసరాలకు అనుగుణంగా సున్నితంగా రూపొందించబడిందని తెలిపారు. ఈ ఉత్పత్తుల శ్రేణిని ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లలో పరిచయం చేస్తున్నామన్నారు. పిల్లల సంరక్షణలో ఈ ప్రతిష్టాత్మకమైన అధ్యాయాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నప్పుడు మాతో చేరమని ఆహ్వానిస్తున్నామని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా మార్కెట్లకు అనుగుణంగా రూపొందించబడిన ఈ ప్రత్యేకమైన ఆవిష్కరణలో ఆకర్షణీయమైన, హృదయాన్ని హత్తుకునే యాడ్ గ్రోబేబీగ్రో దాని ఆవిష్కరణ సారాంశాన్ని తెలుపుతుందన్నారు. పారాచూట్ అడ్వాన్స్డ్ బేబీ మసాజ్ ఆయిల్.. రోజువారీ మసాజ్తో తల్లి, బిడ్డల మధ్య ఉల్లాసభరితమైన సంభాషణ ద్వారా, సంతోషం, ప్రేమ, సంరక్షణ మధురమైన ఆప్యాయతను ప్రదర్శించే ఈ మనోహరమైన కథనం శిశువుల మెరుగైన ఎదుగుదలను సమగ్రంగా పొందుపరుస్తుందని తెలిపారు.

## అవినీతి కేసులో ఎస్సైకి ఐదేండ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా



కరీంనగర్ జిల్లా ఆగస్టు 23 : అవినీతికి పాల్పడుతూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన నేరంలో నిందితుడైన ఎస్సైకి ఐదేండ్ల జైలు శిక్ష, రూ. 10 వేల జరిమానా విధిస్తూ మంగళవారం సాయంత్రం కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కుమార్ వివేక్ తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. కామారెడ్డికి చెందిన రంగా ధర్మాగౌడ్ బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లి అకడ డ్రై వర్గా పనిచేస్తున్నాడు. అతని కొడుకు నరేశ్గౌడ్ డిగ్రీ చదువుతూ ఇంటి సమీపంలోని యువతిని ప్రేమించి పెండ్లి చే సుకున్నాడు.యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కామారెడ్డి పట్టణ పోలీసులు నరేశ్పై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. పట్టణ ఎస్సై ధర్మాగౌడ్ను పిలిచి నరేశ్కు అనుకూలంగా చార్జి షీట్ వేస్తానని దానికి రూ.6 వేలు లంచం డిమాం డ్ చేశాడు. 2006 మే 4న ధర్మాగౌడ్ వద్ద ఎస్సై రూ.5 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

# మధిర గడ్డపై భారీ మెజారిటీతో కాంగ్రెస్ జెండా ఎగురబోతుంది



మధిర ఆగస్టు 23 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశంలో నిన్న మాట్లాడిన బి ఆర్ఎస్ నాయకులకుమీ ముఖ్యమంత్రి కుటుంభంలో 5 గురు రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారు అది తెలీకుండా భట్టి విక్రమార్క గెలిస్తే వారి కుటుంభం బాగుపడుతుంది అంటున్నావు ని అవివేకనికి ఇదే నిదర్శనం సురం శెట్టి కిషోర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి గురించి మాట్లాడే అర్హత ఒక్క ప్రతిపక్ష నాయకుడికే ఉంది..ఈ విషయం కూడా తెలియకుండా నువ్వు జిల్లా పరిషత్ చైర్మన్ ఎలా అయ్యావ్..ముఖ్యమంత్రి ని విమర్శించే అర్హత ప్రతిపక్ష నాయకుడికి లేనప్పుడు రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడిని విమర్శించే అర్హత మధిర జడ్పీ చైర్మన్ ఉందా? అయిన నువ్వు జిల్లా మొత్తానికి జడ్పీ చైర్మన్ వా లేక మధిర వరకే నా, మిగతా నియోజకవర్గ ప్రజలు ఎప్పుడో మర్చిపోయారు నువ్వు జడ్పీ చైర్మన్ అని భట్టి విక్రమార్క గారు మధిర నియోజకవర్గ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ రాష్ట్రం మొత్తం తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు, జడ్పీ చైర్మన్ గా మధిర నియోజకవర్గానికి వచ్చే నిధులు తప్ప నువ్వు కొత్తగా తెచ్చిన నిధులు ఏంటి.10 సంవత్సరాలపాటు ఈ నియోజకవర్గానికి ప్రభుత్వం ఎంత నిధులు ఇచ్చిందో దానికి నాలుగు రెట్లుగా భట్టి విక్రమార్క డిప్యూటీ స్పీకర్ గా ఉండి మధిర నియోజకవర్గానికి తీసుకువచ్చి అభివృద్ధి చేశారు. భట్టి శంకుస్థాపన చేసిన పనులకు నువ్వు ప్రారంభోత్సవాలు చేసి మేమే చేసాం అంటే మధిర ప్రజలు నమ్మే స్థితిలో లేరు.. అది గమనించి మాట్లాడు ముందు. నీకు అండగా నిలబడి నీకోసం కష్టపడిన వాడికి వెన్ను పోటు పొడిచిన నీకు మధిర నియోజక వర్గ ప్రజలకు వెన్ను పోటు పొడవవని నమ్మకం ఏంటిమీరు తెచ్చిన నిధులపై భట్టి విక్రమార్క గారు తెచ్చిన నిధులపై మేము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నాం మీరు సిద్ధంగా ఉంటే సమయం ప్రెస్ మీట్ ద్వారా తెలుపగలరుఈ నియోజకవర్గంలో అతి భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుంది. మధిర నియోజకవర్గ ప్రజలకు ఎవరి వలన అభివృద్ధి జరుగుతుందో తెలుసు కాబట్టే మూడు సార్లు భట్టి గారిని గెలిపించి నాలుగో సారికుడా గెలిపించటానికి సిద్ధంగా ఉన్నారు.నీ స్థాయి మరిచి మాట్లాడకు రాబోయే ఎన్నికల్లో భట్టి విక్రమార్క గారు అఖండ మెజార్టీతో గెలున్తున్నారు.. అన్నారు.ఈ సమావేశంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయకుమార్, నిడమనూరి వంశీకృష్ణ, షేక్ బాజీ, షేక్ జహంగీర్, బుల్లెద్దు రాజేంద్ర, ఆదిమూలం శ్రీనివానరావు, గౌనుద్దీన్ మొదలగువారు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో సమన్వయంతో పని చేయాలి

## జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 23, ప్రజాపాలన: ప్రజల సంక్షేమం, జిల్లా అభివృద్ధి కొరకు ప్రభుత్వం చేపట్టిన పథకాల అమలులో అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, లతో కలిసి హాజరయ్యారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను ఆయా శాఖల అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ చైర్పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి పనులను అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పూర్తి స్థాయిలో జరిగేలా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని 311 గ్రామపంచాయతీలలో 15వ ఆర్థిక సంఘం ద్వారా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, త్రాగునీరు, సి.సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణంతో పాటు పారిశుద్ధ్యం, తెలంగాణకు హరితహారం కార్యక్రమాల నిర్వహణలో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, త్రాగునీరు, ఆహార పదార్థాలు, శుభ్రత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఆయా మండలాలు, గ్రామపంచాయతీల అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలని తెలిపారు. వర్షాకాలం కావడంతో విద్యుత్ శాఖ అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా, ట్రాన్స్ ఫార్మర్ల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, రాత్రి వేళలలో జిల్లా వ్యాప్తంగా విద్యుత్ దీపాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీరు అందించాలని, పైప్ లైన్ల మరమ్మత్తు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆదివాసీల సంక్షేమం, కవ్వాల్ అభ్యయారణ్యం, కవ్వాల్ వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అటవీ సిబ్బందితో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి తగు చర్యలు జరుగుతుందని తెలిపారు. జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడంతో పాటు పోషణ్ అభియాన్ కార్యక్రమం ద్వారా జిల్లాలో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రహదారులు-భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రహదారులు, అంతర్గత రహదారులు, ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు చేపట్టి నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశగా అధికారుల సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల సంబంధిత పనుల నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, మిషన్ భగీరథ ఈ. ఈ. అంజన్ రావు, విద్యుత్ శాఖ ఎస్. ఈ. శేషారావు, జిల్లా అధికారులు, జెడ్.పి.టి.సి.లు, ఎం.పి.పి.లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది వనాల నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 23, ప్రజాపాలన : స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు దశాబ్ది వనాలలో రాష్ట్ర వ్యాప్తంగా 1 కోటి మొక్కల నాటడంలో భాగంగా జిల్లాకు కేటాయించిన 3 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించేందుకు సంబంధిత అధికారులు కార్యచరణ రూపొందించుకొని పకడ్బంధీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్తో కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి, పరిశ్రమలు, సింగరేణి సంస్థ అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో మొక్కలు నాటే కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దశాబ్ది వనాల కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను ఈ నెల 26న పూర్తి స్థాయిలో సాధించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి గుంతలు త్రవ్వే కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందని, నిర్ణీత గడువులోగా మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని 7 మున్సిపాలిటీలకు కేటాయించిన 21 వేల మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రఘు, సింగరేణి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్రవాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.

వేతనం : 15,000/- P.M. + TA DA Actual

Forward applications through WhatsApp to the following no

AP Contact
9441503772, 9000621111

TS Contact
9154958315,8886022523

మాస్టర్ కీ TV ఛానల్

Sneha TV
NEWS IS RIGHT

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

గురువారం 24, ఆగష్టు 2023

# వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టులు దారి ఎటు ?

పొత్తు బంతి కేసీఆర్ కోర్టులో ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు ఎంతగా పరితపించినా, దశాబ్ద కాలం క్రితం ఎమ్మెల్యేగా ఎన్నికైన కమ్యూనిస్టులు టికెట్ కోసం తహ తహ లాడినా కేసీఆర్ కనికరించలేదు. మజ్లీస్ తో తప్ప మరే పార్టీతో మైత్రి ఉండదని తేల్చిచెప్పారు. మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్ కు పల్లకి మోసిన కమ్యూనిస్టులని ప్రగతి భవన్ పరిసర ప్రాంతాలకు రాకుండా చేశాడు. కవిత పై ఇడి కేసుల నేపథ్యంలో దేశ రాజధానిలో కమ్యూనిస్టు జాతీయ నాయకులతో నిరసనలు తెలియజేసిన మద్దతు తెలిపిన కనికరం లేకపాయె కేసీఆర్ కు అని లోలోన కుంగి పోతున్నారు తెలంగాణ కమ్యూనిస్టులు. ఇక ఆంధ్రాలో జగన్ని గిల్లడం కోసం పెట్టిన పవన్ పార్టీతో 2019 లో జత కట్టారు, కమ్యూనిస్టులతో ఉపయోగం లేదని గ్రహించిన పవన్ బీజేపీ తో టీడీపీ తో అంటకాగి తిరుగుతున్నాడు. కొడుకు భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో అధికారమే పరమావధి అని గ్రహించిన బాబు బీజేపీ రహస్య మంతనాలు జరిపి మతోన్మాద బీజేపీ చేస్తున్న అఘాయిత్యాల పట్ల మౌనం వహించిన తెలుగుదేశం పార్టీతో పొత్తుకు ఉబలాట పడుతున్నారు, తండ్రి ఆత్మశాంతి కోసం వెలసిన జగన్ పార్టీతో మరికొందరు కమ్యూనిస్టులు వెళ్లాలని కోరుకుంటున్నారు. మతవిద్వేషాల కోసం బీజేపీ దాని అనుబంధ పార్టీలు పని చేస్తే, దళిత బహుజన పార్టీలు లౌకిక ప్రజా తంత్ర పార్టీ ఓటు బ్యాంకులో చీలిక తెస్తున్నాయి. గతంలో బహుజన లిబరేషన్ ఫ్రంట్ పేరుతో కాంగ్రెస్ పార్టీ అవకాశాలను గండి కొట్టాయి. మునుగోడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడవ స్థానం అన్న కమ్యూనిస్టులు ఇప్పుడు ఏ స్థానంలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. దేశంలో కమ్యూనిస్టులు, బహుజన పార్టీల పరిస్థితి దారుణంగా తయారైంది. పైకి లౌకికవాదం, బహుజన వాదం భుజానకెత్తుకున్నాం అని నీతులు చెబుతున్న చేసేది అవకాశవాద స్వార్థ రాజకీయాలు అనే అపవాదును మూటగట్టుకున్నారు. గతంలో ఆంధ్రాలో జనసేన, తెలుగుదేశంతో అంటకాగి తిరిగారు, తెలంగాణ లో మూఢ నమ్మకాలు మూర్తీభవించిన కేసీఆర్ తో కలసి నడవడానికి విశ్వప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. మరోవైపు బహుజన లిబరేషన్ ఫ్రంట్ పేరుతో దళిత లౌకికవాద ప్రజాతంత్ర వాదుల ఓట్లు చీలిక తెస్తున్నారు. గతంలో ప్రజావ్యతిరేక విధానాలు చట్టాలను ఎండగట్టి పేదల పక్షాన పోరాడి ఉద్యమాలను కింది స్థాయి తీసుకెళ్లడంలో కృతకృత్యులయ్యారు. ఇటీవల కాలంలో పోరాటాలు పక్కన పెట్టి తమ ఉనికి కోసం స్వలాభం కోసం ఆరాటపడుతున్నారు. మోడీ అభివృద్ధి మాడల్ నాకు నచ్చిందని చంద్రబాబు వ్యాఖ్యానించినా నోరుమెదపకున్నారు. గతంలో కమ్యూనిస్టు పార్టీలను అవమానకరంగా దూషించిన కేసీఆర్ పంచన చేరి ఆయన వేసిన ఒకటో రెండో అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసి ఎంఎల్ఏ అవుదామని రాష్ట్ర నాయకులు భావిస్తున్నారు. తెలంగాణలో తమ పార్టీకి చెందిన ఏకైక ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య టిఆర్ఎస్ లో కలిపేసుకుని తమను నిర్వీర్యం చేసిన విషయాన్ని మరచిపోయారు. దీనిని బట్టి అర్థమయ్యే విషయం వీరంతా తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఎప్పుడైనా ఎవరితోనైనా కలిసిపోతారు. వామపక్ష నాయకులు రెండో శ్రేణి నాయకులను కార్యకర్తలను ప్రోది చేసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారు. కొంతమంది మేధావులు కేవలం టీవీ లకు సామాజిక మాధ్యమాలకు పరిమితమైనారు. టీవీలకు పరిమితమైన మేధావులు కేవలం సెటైర్లు వేయడం తప్ప సామాజిక మాధ్యమాల్లో కనపడుతున్నారు కానీ ఏ రోజు ప్రజా ఉద్యమాలలో లేరు. గత దశాబ్ద కాలంలో వామపక్ష పార్టీలలో చేరికలు లేవు అనుబంధ సంఘాలలో సభ్యత్వం మరచిపోయారు, క్యాడర్ లేక కార్యక్రమాలను రద్దు చేసుకుంటున్నారు. తమ పార్టీ బలోపేతానికి కృషి చేయకుండా కొత్త తరం నాయకులను పెంపొందించకుండా విద్యార్థులకు యువతకు మార్గదర్శకం కాకుండా వ్యవహరిస్తున్న తీరు ప్రమాదకరంగా మారింది. భారతదేశ వాస్తవికతలో కుల వ్యవస్థ ప్రధానమైనది. దీనిని అర్థం చేసుకోవడంలో కమ్యూనిస్టులు విఫలమయ్యారు. పైగా దశలవారీ సిద్ధాంతంతో మిళితం చేసి కుల వ్యవస్థను అర్థం చేసుకోవడానికి విపరీత ప్రయత్నం చేసినట్టు కనబడుతుంది. అంతర్జాతీయ పరిస్థితులలో, కులవ్యవస్థ పాతుకుపోయిన భారతదేశం వాస్తవికతను ఏ విధంగా అర్థం చేసుకోవాలి? అనే ప్రశ్న వారికి తట్టలేదు. భారత వాస్తవికతను అర్థం చేసుకోలేకపోయిన కమ్యూనిస్టులు వేసిన ప్రతి అడుగూ లోపభూయిష్టమే. అది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కావచ్చు, లేదా వేతనాల పెంపు కోసం జరిపే ఉద్యమమైనా కావచ్చు, అన్నింటిది ఒకటే తీరు. చైతన్యయుతమైన అవగాహనను ఈ పార్టీలు దూరం పెట్టాయి. అధ్యయనాన్ని యాంత్రిక స్థాయికి దిగజార్చాయి. పారిశ్రామికీకరణతో ఉత్పత్తి సామాజికీకరణ జరుగుతుంది. శ్రమ విభజన, సహకారం దీనికి ప్రధానమైన అంశాలు. గుండుసూది, అగ్గిపుల్ల, చాక్లెట్ వంటి చిన్న చిన్న ఉత్పత్తులతో కూడా దాదాపు ప్రపంచంలోని శ్రమజీవులు అంతా పాలుపంచుకుంటారు. పెట్టుబడిదారీ విధానం ఈ పరిస్థితిని అభివృద్ధి చేస్తుంది. ప్రపంచంలోని మూల మూలల మార్కెట్లను అధీనంలోకి తెచ్చుకొని ఉత్పత్తులు కొనసాగిస్తుంది. ఈ ప్రక్రియ విశ్వవ్యాప్తమైనది. తరువాత ఏర్పడే సామాజిక దశ అంటే సమసమాజం కూడా విశ్వవ్యాప్తమైన ప్రక్రియ. సోషలైజేషన్ ఆఫ్ ప్రొడక్షన్ ప్రాసెస్ లీడ్స్ టు సోషలిజం.వెనుకబడిన దేశాలలో, వ్యవసాయ దేశాల్లో ఉత్పత్తి సామాజికరణ సాధ్యం కాదు. అందువల్ల ఆయా దేశాల్లో విప్లవాలు విజయవంతమైన ఇప్పటికీ వాటిని సోషలిస్టు దేశాలు అని పిలవడం అసంబద్ధం. ఈ పరిస్థితుల్లో అస్తిత్వంలో ఉన్న కమ్యూనిజం లేదా కమ్యూనిస్టు పార్టీలు కుక్కమూతి పిందెలు మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా ఈ కుక్కమూతి పిందెలు కుళ్లిపోయాయి. కొన్నిచోట్ల అస్తిత్వ రాజకీయాలకు పాల్పడుతున్నాయి. వాటి ప్రభావం ఇంకా ఉందనుకోవడం భ్రమ. మేధో రంగంలో వారి ప్రభావం ఎంత ఉన్నప్పటికీ దానివల్ల ప్రయోజనం శూన్యం. వారు సిద్ధాంతాలను పక్కదోవ పట్టించటంలో కృతకృత్యులయ్యారు. మార్క్స్ ప్రతిపాదించిన ప్రతి అంశాన్ని పక్కదోవ పట్టించారు. సమాజంలో సెక్యులరిజాన్ని కాపాడడంలో వివిధ రంగాల్లో ఆధిపత్య శక్తులను కాపాడడంలో ప్రజల చైతన్యాన్ని పెంచడంలో కమ్యూనిస్టుల పాత్ర గణనీయంగా ఉందని భావిస్తున్నారు తప్ప ఆచరణలో ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు. రైతు కూలీలు, కార్మికుల హక్కుల పరిరక్షణలో వారి పాత్ర గణనీయమని మరికొందరు ఇండిపెండెంట్ పరిశోధకులు, అనేక ప్రోగ్రెసివ్ చట్టాలు సమాజంలో ముందుకు రావడానికి కమ్యూనిస్టు పార్టీ, నక్సలైట్ పార్టీ ఒత్తిడి పరీక్ష ఒత్తిడి ఉన్నదని ఆరకంగా అవి ప్రెషర్ గ్రూప్ గా పని చేశాయని అనుకుంటున్నారు. దుర్భర దారిద్ర్యం, విపరీతమైన అసమానతలు , వివక్ష ఉన్న చోట వారికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరచటంలో కొంతమేరకైనా హక్కులు సాధించడంలో వారి పాత్ర ఉందని పలువురు చరిత్రకారుల అధ్యయనాల్లో కనిపించే అంశం. ముఖ్యంగా వెట్టిచాకిరీ నిర్మూలన, భూసంస్కరణలు ప్రత్యక్షంగా కనిపించే అంశాలని విశ్లేషణలున్నాయి. ఇట్లా వందేళ్ల చరిత్రలో అవి సాధించిన అంశాలపై చాలానే విశ్లేషణలున్నాయి. ఏమైనా భారత కమ్యూనిస్టు పార్టీలు ఇవాళ చారిత్రక చౌరస్తాలో నిలబడి ఉన్నాయనేది వాస్తవం. కాంగ్రెస్ కమ్యూనిస్టు దళిత పార్టీల ఐక్యత జాతీయంగా బలపడాల్సిన సమయం. ఐక్య ప్రజా ఉద్యమాలతోనే ఇది సాధ్యం.

# దళితులు నిరంతర పోరాట శక్తులు

భారతదేశం ఈనాడు ఆర్థిక రాజకీయ, సాంస్కృతిక, సంక్షోభంలో కొట్టు మిట్టాడుతుంది. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు అయిన కూడా ఇంకా గిరిజనులపై వివక్ష, దళితులపై మరణకాండ స్త్రీలపై మారణహోమం జరుగుతూనే ఉన్నాయి. దీనికి కారణం ఆర్.ఎస్.ఎస్. అనేది స్పష్టం. భారతదేశంలో మతోన్మాదాన్ని పెంపొందించటంలో ఆర్.ఎస్.ఎస్.పాత్ర గణనీయమైంది, దాని కుతంత్ర పూరితమైన వ్యూహమే 'రామ జన్మ భూమి – బాబ్రీ మసీద్‌ల' వివాదం. ఆర్.ఎస్.ఎస్. శక్తుల మతోన్మాద చరిత్రను మనం అర్థం చేసుకుంటే గాని ఈ దాడుల విషయం మనకు అవగతం కాదు. ఈ 70 యేళ్ళ స్వతంత్ర్య భారతంలో అది వర్ణ వ్యవస్థను పెంచి పోషించింది. కుల విద్వేషాలు రేపింది. అస్పృశ్యతా మారణ హోమాన్ని ఆచరించింది. ఈ హిందూ నియంతృత్వాన్ని భరించలేక దళిత బలహీన వర్గాల ప్రజలు శిక్కు, ఇస్లాం, క్రైస్తవ మతాలను స్వీకరించారనే సత్యాన్ని మీరు తెలుసుకోలేక పోతున్నారు. ఈ దాడుల వల్ల వైనార్టీ మతాలు పెరుగుతాయే తప్ప తగ్గవు. డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ హిందూ, ముస్లిం, వివాదాలను శాస్త్రీయంగా పరిష్కరించకుండా, నిరంతరం తమ రాజకీయాల కోసం పెంచుతూనే వచ్చారు. ఆర్.ఎస్.ఎస్. ఎదుర్కోవాలంటే అంబేద్కర్ వాదం ఒక్కటే ప్రధానం అయినది. అంబేద్కర్ హిందూ మతోన్మాదాన్ని ఎదురించి పోరాడిన యోధులందరినీ మన ముందుకు తెచ్చాడు. ముఖ్యంగా బుద్ధుడు, సంత్ రవిదాస్, కబీర్, మహాత్మాఫూలే, సాహు మహారాజ్ వంటి వారందరినీ ఆయన భారతదేశ సామాజిక విప్లవానికి, సాంస్కృతిక విప్లవానికి పోరాట శక్తులుగా ముందుకు తెచ్చారు. ఆర్.ఎస్.ఎస్. వ్యూహాలలో చాలా ప్రాధాన్యం అయినది కులం, కుల ఘర్షణలను పెంచడం, మత ఘర్షణలను పెంచడం వంటిది. ఇకపోతే ఈ హిందూ రాజ్య వాదుల అంతిమ లక్ష్యం సాయుధ హిందూ దళాల ద్వారా హింసాత్మకంగా సెక్యులర్ ముసుగులో వున్న ఈ హిందూ రాజ్యాన్ని కూల్చి హిందూ నియంతృత్వ రాజ్యాన్ని స్థాపించాలనేది అసలు వీరి లక్ష్యం. పైన మనం చర్చించిన దానిలోని సారభూతమైన అంశాలు ఏమంటే?


1. ప్రజల్ని మతోన్మాదులుగా రూపొందించటం
2. ప్రభుత్వ యంత్రాంగంలో చీలికలు తెచ్చి వారిలోని మతోన్మాద శక్తులను ఏకం చేయటం.
3. సాయుధ నియంతృత్వ దళాలను ఏర్పర్చటం. ఈ మూడు కార్యక్రమాల ద్వార రక్తపాతంతోనే రామరాజ్య స్థాపనకు వారు పూనుకుంటున్నారు.

బి.జె.పి.విశ్వహిందూ పరిషత్, ఆర్.ఎస్.ఎస్.ల కూటమి కేవలం ఓట్ల రాజకీయాల కోసమే ఈ వ్యూహం పన్నారనే భ్రమను వదిలించుకొని వారి సాయుధ వ్యూహాన్ని రక్తపాత రాజ్య నిర్మాణాన్ని అర్థం చేసుకొనవలసిన అవసరముంది. ఈ హిందూ మతోన్మాదులు ప్రజాస్వామిక రాజ్యాధికారాన్ని కోరడం లేదు. వీరి హిందూ రాజ్యం నియంతృత్వమైంది. అందుకే వారు ఈనాడు కోర్టులను, చట్టాలను పరిగణలోకి తీసుకోకుండా వారి పద్ధతిలో వారు ముందుకెళ్ళుతున్నారు. వీరి మత నియంతృత్వ పోకడలను వ్యతిరేకించే కలెక్టర్లను, పోలీసు అధికారాలను, జడ్జీలను వారు వేధిస్తూ, దాడులు చేస్తూ భయం కంపితులను చేస్తున్నారు. హిందూ మతోన్మాద సాయుధ దళాలకి ప్రభుత్వ యంత్రాంగలోవున్న మతోన్మాదులకి సయోధ్య కుదిర్చారు. హిందూ సాయుధ అరాచక దళాలకు ప్రభుత్వ యంత్రాంగం నుండి కూడా రక్షణ వలయాన్ని రూపొందించు కోగలిగారు. ఆర్.ఎస్.ఎస్. మూలాలను అర్థం చేసుకోకుండా అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని మనం ప్రతిఫలింప చేయలేము. భారత రాజ్యాంగం పూర్తిగా మనుస్మృతికి ప్రత్యామ్నాయంగా రూపొందించబడింది. భారత రాజ్యాంగంలో ప్రధానమైనది "సమానత్వపు హక్కు" అది నిరంతరం ఉల్లంఘించబడుతుంది. అది ఆర్.ఎస్.ఎస్. రాజ్యాంగాన్ని నిరంతరం విధ్వంసం చేయాలనే ప్రయత్నంలోనే ఉంది. అందులో భాగమే. మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండ నిజంగా మణిపూర్‌లో హక్కులను కాలరాయడం వెనుక ఆర్.ఎస్.ఎస్. కార్పోరేట్ హస్తం ఉంది. ముఖ్యంగా ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై హత్యాచారం చేసిన ఘటన భారతదేశం ప్రపంచ మానవ హక్కుల వేదిక ముందు తలవంచింది. ప్రధాని మోడీ కూడా ఈ అత్యాచారానికి బాధ్యత వహించవలసిన విషయం గురించి ఆయన ఆర్.ఎస్.ఎస్. వాదిలానే వ్యవహరించాడు. ముఖ్యంగా సుప్రీం కోర్టు కలుగజేసుకున్నాకే మోడీ మాట్లాడాడు. ఈ విషయంగా సామాజిక విశ్లేషకులు ఇలా వ్యాఖ్యానిస్తారు. మణిపూర్ పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రభుత్వం ఏ చర్యా తీసుకోకపోతే మేమే ఏదో ఒకటి చేయాల్సి వస్తుంది అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ బుధవారం వ్యాఖ్యానించి వుండే వారు కారేమో, సుప్రీం కోర్టులో మణిపూర్ వ్యవహారం ప్రస్తావనకు రాకపోతే మోదీ నోటికి వేసిన తాళం ఖచ్చితంగా తెరుచుకునేది కాదు. అదీకాక గురువారం పార్లమెంటు సమావేశాలు ప్రారంభం అవుతున్నందువల్లే మోదీ ఈ విషయాన్ని ప్రస్తావించనట్టున్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించింది. మే 4వ తేదీన ఈ విషయంలో ఎఫ్.ఐ.ఆర్. దాఖలైంది వే 18న. అయినా ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు చీమ కుట్టినట్టయినా అనిపించలేదు. కానీ మే నాలుగన మహిళల మీద అత్యాచారం జరిగిందన్న వీడియో ప్రచారంలోకి రావడానికి కనీసం నెలరోజుల ముందు హక్కుల కోసం పోరాడే మహిళలు జాతీయ మహిళా కమీషన్ అధ్యక్షురాలు రేఖా శర్మను హెచ్చరించారు. మణిపూర్‌లో నెలకొన్న అల్లకల్లో పరిస్థితి గురించి ఆ కార్యకర్తలు అనేక ఉదంతాలు కూడా చూపించారు. ఆ సామాజిక కార్యకర్తలు రేఖా శర్మకు అపహరణలు, కొట్టి చంపడం, దహనాలు, హత్యల గురించి సమాచారం ఇచ్చారు. కానీ జాతీయ మహిళా కమీషన్ తనంత తాను మణిపూర్ పరిస్థితిని పరిగణలోకి తీసుకోవడానికి కూడా ఇద్దరు మహిళల మీద హేయమైన అత్యాచారం వీడియో బయటకు రావాల్సి వచ్చింది. ఈ ఇద్దరు మహిళా సామాజిక కార్యకర్తలు మహిళా కమీషన్ అధ్యక్షురాలు రేఖా శర్మకు లేఖ రాశారు. ఇకపోతే హక్కులను సంరక్షించాల్సిన ప్రభుత్వాలే వాటిని భక్షిస్తున్న ఉదంతాలు పెచ్చు పెరుగుతున్న రోజులివి. ఉక్కు కవచంగా ఉండాల్సిన మానవ హక్కులకు తూట్లు పొడిచే శక్తులు పెట్రేగుతున్న తరుణమిది. స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ వున్నాయా అని కాగడా పెట్టి వెతకాల్సిన పరిస్థితి. ఎక్కడికక్కడ హక్కుల ఉల్లంఘనలే తప్ప ఎదుటి వ్యక్తి హక్కును గౌరవించాలన్న కనీస స్పృహే కనుమరుగైంది. మానవ, పౌర, ప్రజాస్వామిక...... పేర్లు ఏదైనా అన్ని హక్కులకూ కావలసింది పరిరక్షణే.. వాటి నిరాకరణ, అతిక్రమణ ఎదురయ్యే ప్రతీసారీ ప్రతిఘటన తప్పదు. ఉన్న హక్కుల కోసం ఆరాటం, కొత్తవాటి గురించి పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. మనషి మనిషిగా జీవించేందుకు, తన జీవితాన్ని మరింత మెరుగుపరచుకునేందుకు హక్కులు అవసరం. వాటి అణచివేతకు ఎవరు ప్రయత్నించినా ఎదురించటం అనివార్యం. ఇకపోతే అసలు జరిగిందేమిటంటే మణిపూర్ వ్యవహారాన్ని ప్రధాన మంత్రి మోదీ ప్రస్తావించడం యథాలాపంగానే జరిగింది. కనుక అక్కడ కొనసాగుతున్న విచ్చలవిడి హింసాకాండ గురించి ఒక్కమాట కూడా మాట్లాడలేదు. శాంతియుతంగా మెలగాలని కనీసం మణిపూర్ ప్రజలకు విజ్ఞప్తి అయినా చేయలేదు. మణిపూర్‌లో హింసాకాండ ప్రారంభమైన మే 3వ తేదీన మర్నాడు ఇద్దరు మహిళలను నగ్నంగా పరేడ్ చేయించి అత్యాచారం చేశారన్న సమాచారం బుధవారం అందించి. దానికి సంబంధించిన వీడియో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. ఆ తరవాతే మోదీ ఇది భయంకరమైన సంఘటన అన్నారు. దోషులను శిక్షిస్తామని హామీ ఇచ్చారు. మెజారిటీ వర్గమైన మెయితీలను కూడా గిరిజనులుగా పరిగణించాలని కోరడంతో అగ్గి అంటుకుంది. ఈ వాదనకు బీజేపి అండ వుంది. మణిపూర్‌లో గిరిజనులైన కుకీల మీద దాడులు జరుగుతున్నా మోదీ కానీ, బి.జె.పి.కానీ నోరు విప్పలేదు. డబుల్ ఇంజన్ సర్కార్ వుంటే మెరుగైన పరిస్థితి వుంటుందన్న బిజెపి నిరంతర ప్రచారంలోని డొల్లతనం మణిపూర్‌లో బాహాటంగా రుజువైంది. దీని గురించి మోదీ ప్రస్తావించలేదు. మణిపూర్ హింసాకాండ శూన్యంలో జరుగుతోందని నమ్మించే ప్రయత్నం జరుగుతోంది. ఇకపోతే జాతీయ మహిళా కమీషన్ విషయానికి వద్దాం. జూన్ 12న నార్త్ అమెరికన్ మణిపూర్ ట్రైబల్ అసోసియేషన్, ఇద్దరు మణిపూర్ మహిళా కార్యకర్తలు రాసిన లేఖ ఒకటి కమీషన్‌కు చేరింది. "మే నెల నాలుగవ తేదీన కాంగ్పోకీ జిల్లాలోని బి.ఫైనామ్ గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలను వివస్త్రలను చేశారు. నగ్నంగా ఊరేగించారు. కొట్టడం మాత్రమే కాకుండా చుట్టుముట్టిన వైతేయిమూక బహిరంగంగా మానభంగానికి పాల్పడింది. రాష్ట్రానికి చెందిన పోలీసులు ప్రేక్షకుల్లా వుండిపోయారు. ఇద్దరు బాధితులు చురాచాంద్‌పూర్ జిల్లా శరణార్థి. శిబిరాల్లో వున్నారు. నిజానికి పోలీసుల నిర్లక్ష్యం అతిగా వుంది. ఇది కారంచేడు, చుండూరులో కూడా ఎక్కువ జరిగింది. బాధిత మహిళల్లో చిన్న వయసు మహిళ 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక ప్రతినిధితో, 'దుండగుల గుంపు మా వూరిపై దాడి చేస్తున్నప్పుడు పోలీసులు అక్కడే వున్నారు" అని చెప్పింది. దీనర్థం మనల్ని రక్షించాల్సిన వాళ్లే అక్కడ నిలబడి మౌన ప్రేక్షకులయ్యారా? "పోలీసులే మమ్మల్ని వారికి (దుండగులకు) అప్పగించారు.". అని కూడా ఆ అమ్మాయి వాపోయింది. అంటే, తక్కువ సంఖ్యలో వున్నా సరే, పోలీసులు బలహీనంగా చేతులెత్తేశారు అని అర్థమా? అరాచక శక్తుల దాడి నుంచి పోలీసులు మహిళలను రక్షించలేదు సరికదా, వారు వారి భద్రత, ప్రాణాల సంగతి మాత్రమే చూసుకున్నారు. మనం వారి నుంచి ఆశించేది అది కాదు కదా? భారతదేశం అసలు గిరిజనులది. ఒక గిరిజన స్త్రీ ఈ రోజున రాష్ట్రపతిగా వుంది. వారికి త్రివిద దళాలు సెల్యూట్ చేస్తున్నాయి. ఒక పక్క గౌరవం ఇస్తూనే మరో ప్రక్క గిరిజన మహిళలను వెంటపడి వేటాడటం, మానభంగం చేయటం, చూస్తుంటే ఇది గిరిజనులపై, దళితులపై, స్త్రీలపై, బహుజనులపై చేస్తున్న దాడుల వెనుక ఆర్.ఎస్.ఎస్. కుట్రలు దాగి వున్నాయి. ఆర్.ఎస్.ఎస్. మొదటి నుంచి కూడా దళిత బహుజనులకు వేటాడటంలో పౌరాణిక పాత్రలు నిర్వహిస్తుంది. అర్జునుడు కాండవ దహనం చేసి నాగుల్ని నాశనం చేసిన ఉదంం మనకి గుర్తు వస్తుంది. అన్నీ అశ్వమేధ యాగాలలోనూ దళిత గిరిజన రాజ్యాలను విధ్వంసం చేసినట్లే సామ్రాజ్యాలను నిర్మించినట్లే ఈనాడు బి.జె.పి. గిరిజనులు నివసించే ప్రాంతాలన్నింటిలో విధ్వంసాలు సృష్టించి మారణకాండలు సృష్టించి గిరిజన ప్రాంతాలను తవ్వకాలకు (బాక్సైట్, గ్రానైట్) అప్పగించాలనేది దుర్వ్యూహం. అయితే గిరిజనులు అనేక సామ్రాజ్యాలను పాలక వర్గాలను, ఆధిపత్యాలను ఎదురించి తమ అస్థిత్వాన్ని నిలుపుకుంటూ వస్తున్నారు. మణిపూర్ పోరాటంలో కూడా అంతిమ విజయం గిరిజనులదే! మహిళలు, దళితులు, బహు జనులు, వామపక్షాలు పౌరహక్కుల సంఘాలు, మానవ హక్కుల సంఘాలు అంబేద్కర్ మార్గంలో రాజ్యాంగ స్ఫూర్తితో పోరాడాల్సిన, చారిత్రక సందర్భమిది. అంబేద్కర్ మార్గంలో నడుద్దాం..



డాక్టర్ కత్తి పద్మారావు.
9849741695.

## సారాంశ్



పోతే పోయింది యవ్వనం
జీవితం మైదానంలోకి ప్రవేశించింది
ఇప్పుడు హృదయం
అవికార శోభితం

పోతున్నప్పుడే కొంత తెలిసింది
ఇవాళ పూర్తిగా అంతర్థానమయ్యింది.

ఒకప్పుడు పొగరు దానికి చుట్టం
అతి విశ్వాసం అనుంగు నేస్తం
కాలర్ ఎగరేసే ఉడుకు రక్తం దాని
సమస్తం

ఒక యువ కిశోరం
ముగ్గులా మలుపులు తిప్పుతూ
వాహనాన్ని పరిగెత్తించే దృశ్యం
మరొకడు వెడల్పైన కాల్వను
అవలీలగా దాటే సాహసం!

ఇదంతా బాగానే వుంది గాని
వృద్ధులను ముసలి వాళ్లు అని
ఈసడించే విడ్డూరం
చేతి కండలను ప్రదర్శిస్తూ
మురిసిపోయే విచిత్రం!

నిజమేజి
వయస్సే సగం సొగసు
అయితే వయసూ మనసూ
ఒక నిష్పత్తిలో ఎదగని అక్రమోన్మీలనం.

బలం పెరిగే క్రమంలో
సంస్కారం తగ్గటం ఒక వక్రగతి
అపరిణతి
అవగాహన లేని లోకరీతి.

యవ్వనం పోతే పోయింది గాని
గోరువెచ్చని రక్త చాలనంతో
ఇతరుల పట్ల
కొంచెం ప్రేమ కొంచెం దయ
కించిత్ త్యాగం మేల్కొన్నాయి
మానవత్వం గురించి
ఆలోచించే తీరిక దొరికింది!

పోతే పోయింది యవ్వనం
ఇప్పుడు ఇంటి నిండా
బహుళ సార్థక జీవితం
నిత్య సారాంశ గీతం
నో రిగ్రెట్స్!

– డాక్టర్ ఎన్.గోపి

# కేసీఆర్ పై వామపక్షాల ఆగ్రహం


హైదరాబాద్, ఆగస్టు 23, :బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ మిత్ర ధర్మం మరిచి మోసం చేశారని తెలంగాణ కమ్యూనిస్ట పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో రెండు పార్టీల నేతలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన తెలంగాణ సీపీఐ ప్రధాన కార్యదర్శి కూనంనేని సాంబశివరావు రాజకీయాలలో మోసం చేసే వారు, మోసపోయేవాళ్లు ఉంటారని వ్యాఖ్యానించారు . మునుగోడులో బీజేపీని ఓడించేందుకే తాము బీఆర్ఎస్‌కు మద్దతిచ్చామన్నారు. కలిసి ఉందామని కేసీఆర్ చెప్పారని, కానీ ఆ తర్వాత ఇప్పుడు లెక్క ఎందుకు మారిందో ఆయనే చెప్పాలన్నారు. మునుగోడులో మద్దతివ్వడం తమ తప్పు కాదన్నారు. కేసీఆర్‌ను తాము నమ్మడం కాదని, ఆయన తమను అవసరానికి వాడుకున్నారని తీవ్ర విమర్శలు చేసారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ కలిసి పని చేద్దామని కేసీఆర్ తమతో రెండుమూడుసార్లు మాట్లాడారని, కానీ సీట్ల ప్రకటన సమయంలో తమకు కనీసం సమాచారం ఇవ్వలేదన్నారు. బిఆర్ఎస్ తో పొత్తుల కోసం తాము ఎప్పుడూ వెంపర్లాడలేదని కమ్యూనిస్ట పార్టీల నేతలు చెబుతున్నారు. సీపీఎం, సీపీఐ.. రెండు కమ్యూనిస్ట్ పార్టీలు కలిసి భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నారు. తమతో ఎవరైనా కలిసి వస్తే పోటీకి సిద్ధమని.. లేదంటే కమ్యూనిస్టు పార్టీలు కలిసి వెళ్లాలని నిర్ణయించుకున్నాయి. సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాలలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. వామపక్షాలకు సగంపైగా సీట్లలో ప్రభావం చూపే ఓటు బ్యాంకు ఉందని ఆ పార్టీ నేతలు నమ్ముతున్నారు. మునుగోడు ఉపఎన్నికల సమయంలో కమ్యూనిస్టులతో కేసీఆర్ పొత్తులు పెట్టుకున్నారు. ఆ పార్టీకి ఆ నియోజకవర్గంలో సాలిడ్ ఓటు బ్యాంక్ ఉండటంతో కమ్యూనిస్టు నేతల్ని ప్రగతి భవన్‌కు పిలిపించి చర్చలు జరిపారు. కమ్యూనిస్టుపార్టీల జాతీయ నేతల్ని కూడా ప్రగతి భవన్‌కు పిలిచారు. జాతీయ రాజకీయాల్లోనూ కలిసి చేయాలని నిర్ణయించుకున్నారు. మునుగోడులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో.. కమ్యూనిస్టులతో బంధం ఈ ఒక్క ఉపఎన్నికతో ఆగని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ కలిసి పోటీ చేస్తామని ప్రకటించారు. మునుగోడు ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. అయితే ఆ తర్వాత కమ్యూనిస్టులతో కమ్యూనికేషన్ ను కేసీఆర్ నిలిపివేశారు. ఈ అంశంపై కమ్యూనిస్టుపార్టీ నేతలు కనీ సం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లేదని.. అసంతృప్తి వ్యక్తం చేశారు కూడా. మారిన రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టులతో పొత్తు వద్దని కేసీఆర్ అనుకున్నారని




జాబితాను బట్టి స్పష్టయింది. మునుగోడు ఉప ఎన్నికల్లో ఆనాడు ఉన్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా అధినేత కేసీఆర్ నుంచి పిలుపును అందుకున్నారని గులాబీ వర్గాలు తెలుపుతున్నాయి. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపొందడం వెనుక సీపీఐ, సీపీఎం ఓట్లే కారణమన్న అభిప్రాయాన్ని అన్ని పార్టీల నేతలు వ్యక్తం చేశారు. బీజేపీ నుంచి పోటీ చేసిన అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం తన ఓటమికి ప్రధాన కారణం కమ్యూనిస్టులే అని బహిరంగంగా ప్రకటించారు. అయితే సాధారణ ఎన్నికల్లో కమ్యూనిస్టులతో పొత్తులు పెట్టుకుంటే.. చెరో రెండు, మూడు సీట్లు అయినా ఇవ్వాల్సి వస్తుందని.. ఆ సీట్లు త్యాగం చేయడం కష్టమని కేసీఆర్ నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. మొత్తంగా కమ్యూనిస్టు పార్టీలు కేసీఆర్ చేతిలో మోనపోయామని మండి పడుతున్నారు. తామెంటో చూపిస్తామని సవాల్ తెలంగాణలో వామపక్ష పార్టీలు రగిలిపోతున్నాయి. కేసీఆర్ ఘోరంగా అవమానించారని .. వాడుకుని వదిలేశారని.. అమాయకంగా మోసపోయామని వారు భావిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్‌కు తామేంటో చూపించాలని అనుకుంటున్నారు. హైదరాబాద్‌లో రెండు వామపక్ష పార్టీలు సుదీర్ఘంగా చర్చించాయి. వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించాయి. బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలన్న నిర్ణయానికి వచ్చారు. ఇందు కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసే అవకాశాలపై చర్చించాలని నిర్ణయించారు. మునుగోడు ఉపఎన్నికల్లో మద్దతు కోసం ప్రగతి భవన్‌కు పిలిచి మరీ వామపక్ష నేతలకు మర్యాదలు చేసిన కేసీఆర్.. తర్వాత వారిని పట్టించుకోలేదు. ఇప్పుడు పొత్తులు వద్దనుకున్నారు. మునుగోడు ఉపఎన్నికల తర్వాత ప్రగతి భవన్ గేట్లు కమ్యూనిస్టులకు ఓపెన్ కాలేదు. చాలా సార్లు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు సీఎం కేసీఆర్ అపాయింట్‌మెంట్ కోరినా వారికి అధినేత ఇవ్వలేదని సమాచారం. పొత్తులపై ఏదో ఒక్కటి తేల్చండి.. మా దారి మేము చూసుకుంటామని గత నెల నుంచి సీపీఐ, సీపీఎం నేతలు బహిరంగంగానే స్వరం పెంచారు. అప్పటికి వారికి ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. కానీ అన్ని అంశాలు బేరీజు వేసుకున్న తర్వాత చివరికి పొత్తు లేదని అన్ని స్థానాలకూ అభ్యర్థుల్ని ప్రకటించడం ద్వారా కేసీఆర్ తేల్చేశారు. వచ్చే ఎన్నికల్లో పోరాటం హోరాహోరీగా ఉంటందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. దక్షిణ తెలంగాణలో సీపీఐ, సీపీఎం పార్టీలకు నమ్మకమైన ఓటు బ్యాంక్ ఉంటుంది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కాంగ్రెస్ ప్రభావం చూపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో గత రెండు ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ ఒక్క సీటు కంటే ఎక్కువ దక్కించకోలేకపోయింది. దక్షిణ తెలంగాణలో తక్కువలో తక్కువగా ప్రతి నియోజకవర్గంలో 5 వేల వరకు ఓట్లు ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు ఉన్నాయి. ఈ ఓట్లు గెలుపోటముల్ని తేలుస్తాయని నమ్ముతున్నారు. కానీ కేసీఆర్ కమ్యూనిస్టుల్ని వద్దనుకున్నారు. పొత్తుల సంగతి తర్వాత ముందు మన బలం పెంచుకుందామని రెండు వామపక్షాలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే తమకు పట్టున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బహిరంగసభలతో బలాన్ని చాటుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. కొత్తగూడెంలో సీపీఐ భారీ బహిరంగ సభ నిర్వహించింది. వచ్చే ఎన్నికల్లో పోటీ ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే ఉంటుందని కమ్యూనిస్టులు నమ్ముతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ బలపడుతోందని.. అదే సమయంలో కర్ణాటక ఎన్నికల తర్వాత ఇక్కడ బీజేపీ పూర్తిగా బలహీనపడిందని లెఫ్ట్ నేతలు అంచనాలు వేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం, వైరా, పినపాక స్థానాలపై సీపీఐ గురిపెట్టింది. సీపీఎం సైతం అదే ఫార్ములాను అనుసరిస్తోంది. పొత్తుల విషయం పక్కన పెట్టి వారికి పట్టు ఉన్నా ప్రాంతాల్లో బలం పెంచుకునే ప్రయత్నంలో సీపీఎం నాయకులు ఉన్నారు.కామ్రేడ్ల చూపు ఇప్పుడు కాంగ్రెస్ వైపునకు మళ్లినట్లుగా చెబుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు హస్తం పార్టీతో జతకట్టాలనిచూనస్తున్నట్టు తెలుస్తోంది. ఇండియా కూటమిలో సీపీఐ, సీపీఎం భాగస్వాములుగా కొనసాగుతున్నాయి. మునుగోడు ఉపఎన్నికల సమయంలో కలసి రావాలని కాంగ్రెస్ కోరినా..బీజేపీని ఓడించాలంటే బీఆర్ఎస్ కే సాధ్యమని ప్రకటనలు చేసి.. బీఆర్ఎస్ తో వెళ్లారు. ఇప్పుడు రెండు వామపక్షాలు పార్టీలు కూడా ఈ ఎన్నికల్లో కలిసే పోటీ చేయాలనే నిర్ణయానికి వచ్చాయి. కాంగ్రెస్ తో జతకట్టడం ద్వారా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలదనే అభిప్రాయాన్ని రెండుపార్టీల నేతలూ వ్యక్తం వచ్చారు. బీఆర్ఎస్ ను ఓడించడం కూడా తమ లక్ష్యాల్లో ఒకటిగా చేసుకున్నారు.

# మైనంపల్లిపై వేటు...?

హైదరాబాద్, ఆగస్టు 23,:ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తూ రాష్ట్రం మొత్తం తన వైపు చూసుకునేలా చేసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆయన సొంత సామాజిక వర్గానికి చెందిన మైనంపల్లి హనుమంతరావు తిరుగులేని స్ట్రోక్ ఇచ్చారు. మీడియా మొత్తం దెబ్బకు నిన్నంతా మైనంపల్లి గురించే మాట్లాడటం మొదలు పెట్టింది. ఒక్క టీ న్యూస్ తప్ప మిగతా చానల్స్ మొత్తం కూడా మైనంపల్లి చేసిన వ్యాఖ్యల మీదనే ప్రధానంగా ఫోకస్ చేశాయి.. మైనంపల్లి హరీష్ రావు మీద తీవ్రాతీతీవ్రంగా ఆరోపణలు చేయడంతో కేటీఆర్ నుంచి మొదలుపెడితే కవిత వరకు స్పందించారు. హరీష్ రావుకు సంఘీభావం తెలిపారు.



అయినప్పటికీ కెసిఆర్ ప్రకటించిన జాబితాలో మైనంపల్లి పేరు ఉండడం విశేషం. ఇదే విషయాన్ని మైనంపల్లి ఎదుట విలేకరులు ప్రస్తావిస్తే.. మల్కాజ్గిరి నుంచి తాను, మెదక్ నుంచి తన కొడుకు కచ్చితంగా పోటీ చేస్తారని మైనంపల్లి ప్రకటించడం విశేషం. అంతేకాదు తనపై ఎటువంటి చర్యలు తీసుకున్నా సిద్ధమే అన్న సంకేతాలు మైనంపల్లి ఇవ్వడం విశేషం.అయితే నిన్న మైనంపల్లి చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి అధిష్టానం సీరియస్ గా తీసుకున్నట్టు తెలుస్తోంది. భారత రాష్ట్ర సమితిలో మూడవ పవర్ హౌస్ గా ఉన్న హరీష్ రావును మైనంపల్లి తీవ్రాతీతీవ్రమైన పదాలతో విమర్శించడం ఒకింత సంచలనానికి దారి తీసింది. సరిగా ఇదే వ్యాఖ్యలను ఉటంకిస్తూ అటు కేటీఆర్, ఇటు కవిత ఘాటుగా స్పందించారు. భారత రాష్ట్ర సమితి ప్రారంభం నుంచి హరీష్ రావు ఉన్నారని.. ఆయనపై అలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు సోషల్ మీడియాలో పేర్కొన్నారు. కేవలం వారి నుంచి మాత్రమే కాకుండా భారత రాష్ట్ర సమితి నాయకుల నుంచి మైనంపల్లికి తీవ్ర నిరసన వ్యక్తమౌతోంది. అయితే ముఖ్యమంత్రి కేసీఆర్ ఎదుట కూడా విలేకరులు ఇదే విషయాన్ని ప్రస్తావిస్తే పార్టీ లైన్ దాటి ప్రవర్తిస్తే ఎవరినైనా కూడా బయటికి పంపిస్తానని ఆయన వ్యాఖ్యానించడం విశేషం.అయితే మైనంపల్లి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనను పార్టీ నుంచి బయటికి పంపిస్తారని ప్రచారం జరుగుతున్నది. ఈ విషయం ముందే తెలిసిన మైనంపల్లి కూడా తాను దేనికైనా సిద్ధమే అనే సంకేతాలు ఇచ్చారు. తన కొడుకు భవిష్యత్తు కోసం ఎంత దూరమైనా ప్రయాణిస్తానని ఆయన వ్యాఖ్యానిస్తున్నారు. అంతేకాదు కేసీఆర్ కుటుంబంలో కొడుకు, కూతురు, అల్లుడికి పదవులు ఇచ్చినప్పుడు.. తన కొడుకుకు ఎందుకు మెదక్ టికెట్ కేటాయించరని మైనంపల్లి ప్రశ్నిస్తున్నారు. అయితే మైనంపల్లి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. గతంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మీద ఆరోపణలు చేసిన మైనంపల్లికి.. ఆ పార్టీలోకి చోటు దక్కకపోవచ్చని తెలుస్తోంది.ఒకవేళ మైనంపల్లి ని పార్టీ బయటకు పంపిస్తే ఆ స్థానంలో మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కి అవకాశం దక్కుతుందని తెలుస్తోంది. గతంలో ఇదే స్థానం నుంచి పార్లమెంట్ కు పోటీ చేసి రాజశేఖర్ రెడ్డి ఓడిపోయారు. అయితే తన అల్లుడికి కంటోన్మెంట్ స్థానం నుంచి టికెట్ ఇప్పించుకునేందుకు మల్లారెడ్డి అనేక మార్గాల్లో ప్రయత్నించారు. ఆ స్థానాన్ని దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత కు కేటాయించడంతో మల్లారెడ్డి డీలా పడ్డారు. అయితే ఈ మల్కాజ్గిరి స్థానాన్ని తన అల్లుడికి కేటాయించాలని ప్రస్తుతం మల్లారెడ్డి కోరడంతో.. కేసీఆర్ నుంచి కూడా సానుకూల సంకేతాలు వచ్చాయని తెలుస్తోంది. మరి మల్లారెడ్డి అనుకున్నట్టుగా హనుమంతరావును పార్టీ నుంచి బయటికి పంపిస్తారా? సొంత కులపోడు కాబట్టి కెసిఆర్ సైలెంట్ గా ఉంటారా? అనేవి తేలాల్సి ఉంది. మెదక్, మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. “నా మాటకి కట్టుబడి ఉన్నాను.. మాట తప్పను.. మెదక్‌లో నా కొడుకు కచ్చితంగా పోటీ చేస్తాడు. నేను ఏమి చెయ్యబోయ్యేది మెదక్, మల్కాజిగిరి ప్రజలతో చర్చించి త్వరలోనే నా నిర్ణయాన్ని ప్రకటిస్తా. పోటీ నుంచి తప్పుకునే ప్రసక్తే లేదు” అంటూ మైనంపల్లి హన్మంత్ రావు స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ జాబితాను ప్రకటించక ముందే తిరుపతిలో మంత్రి హరీష్‌రావుపై తీవ్రస్థాయిలో విరుచుపడ్డారు. తన కుటుంబంలో ఇద్దరికీ టికెట్ ఇస్తేనే పోటీ చేస్తానని అన్నారు. హరీష్‌రావును విమర్శించిన తర్వాత కేసీఆర్ మాత్రం మల్కాజ్‌గిరి నియోజవర్గం నుంచి మైనంపల్లికే అవకాశం ఇచ్చారు. దీంతో మైనంపల్లి చివరికి తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నట్లు ప్రకటించారు.

# ఆర్థిక ప్రగతితో యోగి సర్కార్

## 16 శాతం వృద్ధిరేటు నమోదు



లక్నో, ఆగస్టు 23, :ఉత్తరప్రదేశ్‌ను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించాయి. ప్రయివేటు పెట్టుబడులను ఆకర్షించాలన్నా.. కోట్లాది మందిని పేదరికం నుంచి బయటికి తీసుకొచ్చి జనజీవన స్రవంతిలోకి తీసుకురావాలన్న అంత్యోదయ తీర్మానంతో.. ప్రతి రంగంలోనూ యోగి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చేస్తున్న ప్రయత్నాలు యూపీకి కొత్త చిత్రాన్ని తీసుకొస్తోంది.ఆర్థిక గణాంకాలను పరిశీలిస్తే.. కొవిడ్ -19 ప్రపంచ మహమ్మారి కారణంగా.. గత 2-3 సంవత్సరాలలో మొత్తం ప్రపంచం, దేశంలో ఆర్థిక మాంద్యం ఉంది. ఇంత జరిగినా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పటిష్టతతో వృద్ధిని కొనసాగించగలిగింది. ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో చేసిన కృషి ఫలితంగా రాష్ట్ర వార్షిక ఆదాయం నిరంతరం పెరుగుతోంది. జీఎస్డీపీ (స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి) 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ. 16,45,317 కోట్లు, ఇది 2021-22లో దాదాపు 20% పెరిగి రూ. 19,74,532 కోట్లకు చేరుకుంది. మరోవైపు, 2022-23కి సిద్ధం చేసిన ముందస్తు అంచనాల ఆధారంగా రాష్ట్ర ఆదాయం రూ.21.91 లక్షల కోట్లుగా అంచనా వేయబడింది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆగస్టు 2023 బులెటిన్ ప్రకారం, బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుండి నిధులను ఆకర్షించడంలో ఉత్తరప్రదేశ్ 16.2% పెట్టుబడితో దేశంలో అగ్రస్థానంలో ఉంది. 2022-23లో బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి నిధుల సమీకరణలో యూపీ 16.2% వృద్ధిని నమోదు చేసిందని, 2013-14 ఆర్థిక సంవత్సరంలో 1.1%తో పోలిస్తే 15 రెట్లు పెరిగిందని ఆర్‌బీఐ నివేదిక పేర్కొంది. ఇది మాత్రమే కాదు, ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసేవారి సంఖ్య పరంగా దేశంలో రెండవ అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్. జూన్ 2014లో, యుపి నుండి 1.65 లక్షల ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయగా, జూన్ 2023 నాటికి వారి సంఖ్య 11.92 లక్షలకు పెరిగింది.పేదరికాన్ని రూపుమాపేందుకు, పేదలను దారిద్ర్య రేఖ నుంచి బయటకు తీసుకొచ్చేందుకు పలు పథకాల ద్వారా వారి ఆదాయాన్ని పెంచేందుకు యోగి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు హర్షణీయ ఫలితాలను ఇచ్చాయి. నీతీ ఆయోగ్ నివేదిక 'నేషనల్ మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్: ఎ ప్రోగ్రెస్ రివ్యూ 2023' ప్రకారం, 2015-16, 2019-21 మధ్య, భారతదేశంలో రికార్డు స్థాయిలో 13.5 కోట్ల మంది ప్రజలు బహుమితీయ పేదరికం నుండి బయటపడ్డారు, ఉత్తరప్రదేశ్ అత్యధిక సంఖ్యలో పేదలను కలిగి ఉంది. భారీ క్షీణత నమోదైంది. నివేదిక ప్రకారం, ప్రభుత్వం అర్ధవంతమైన కృషి కారణంగా 3.43 కోట్ల మంది ప్రజలు బహుమితీయ పేదరికాన్ని అధిగమించగలిగారు. 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, 707 పరిపాలనా జిల్లాలకు బహుమితీయ పేదరిక అంచనాలను అందిస్తూ, ఉత్తరప్రదేశ్‌లో బహుమితీయ పేదల నిష్పత్తిలో అత్యంత విస్తృతమైన క్షీణత నమోదైందని నివేదిక పేర్కొంది. యూపీ తర్వాత బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్ వంటి రాష్ట్రాల సంఖ్య ఇప్పుడు వచ్చింది.ఒకప్పుడు బీమారుగా పిలిచే ఉత్తరప్రదేశ్ ఇప్పుడు రెవెన్యూ మిగులు రాష్ట్రంగా మారింది. 2016-17 సంవత్సరంలో, రాష్ట్ర పన్నుల ఆదాయం సుమారు 86 వేల కోట్ల రూపాయలుగా ఉంది, ఇది 2021-22 సంవత్సరంలో 01 లక్షల 47 వేల కోట్ల రూపాయలకు చేరుకుంది (71% పెరుగుదల). 2016-17 సంవత్సరంలో అమ్మకపు పన్ను/వ్యాట్ దాదాపు రూ. 51,883 కోట్లు, ఇది 2022-23 సంవత్సరంలో రూ. 125 వేల కోట్లు దాటింది. ఉత్తరప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్, ఏడీఎఫ్, వ్యాట్ రేటు అనేక రాష్ట్రాల కంటే తక్కువగా ఉంది. మే 2022 తర్వాత రేట్లలో ఎటువంటి మార్పు లేదు. యోగి ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ ఫలితంగా 2022-23 ఎఫ్‌ఆర్‌బిఎం చట్టంలో ద్రవ్య లోటు పరిమితిని 4.0% నుండి 3.96% వద్ద ఉంచడంలో విజయం సాధించబడింది. 2022-23 బడ్జెట్‌లో యుపిలో బడ్జెట్‌లో 8% రుణాల వడ్డీకి ఖర్చు చేయబడిందని గణాంకాలు చెబుతున్నాయి. బలమైన ఆర్థిక వ్యవస్థ లేకుండా ఇది సాధ్యం కాదు.

# ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుంది

## రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



మంచిర్యాల బ్యూరో, ( నిర్మల్ జిల్లా ) ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందని అటవీ, పర్యావరణ న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. బుధవారంభారత కృత్రిమ అవయువాల తయారీ సంస్థ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్మల్ జిల్లాకు చెందిన దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డితో కలసి ఆయునపంపిణీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేయడం ఎంతో ఉన్నతమైందని, ప్రభుత్వం వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. సమగ్ర శిక్ష , జిల్లా విద్యాశాఖ ఆలింకో ఆధ్వర్యంలో గత నవంబర్ నెలలో దివ్యంగ విద్యార్థులకు అవసరమైన సహాయ ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని, ఇందులో 285 మంది దివ్యాంగ విద్యార్థులను అర్హులుగా గుర్తించి, వారికి అవసరమైన 410 సహాయ ఉపకరణాలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మంజూరు చేసిన ఉపకరణాలను ఈరోజు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులు ఈ ఉపకరణాలను ఉపయోగించుకొని, పాఠశాలకు వెళ్లి చక్కగా చదువుకోవాలని ఆయన సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అందుకోసవే ప్రభుత్వము వికలాంగుల పింఛను ను 4016 రూపాయలకు పెంచినదని అని ఆయన గుర్తుచేశారు. కలెక్టర్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఈ ఉపకరణాలు ఎంతో మేలు చేస్తాయని, అవి పని చేసే విధానాన్ని తెలుసుకొని, వీటిని చక్కగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఐ ఈ ఆర్ పి లు వాటి ఉపయోగాలను పిల్లల తల్లిదండ్రులకు వివరించాలని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరము దివ్యాంగులకు అవసరమైన గుర్తింపు శిబిరాన్ని నిర్వహించి వరికరాలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

దివ్యాంగ విద్యార్థులకు సదరం సర్టిఫికెట్లను అందజేస్తున్నామని, వారికోసం ప్రత్యేకంగా శిబిరం నిర్వహిస్తామని, నిర్మల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విలీన విద్యా విభాగంలో 18 ఐఆర్సి కేంద్రాలను నడుపుతున్నామని, 31 మంది ఐఆర్పిలు పనిచేస్తున్నారని, జిల్లాలో 1259 దివ్యాంగ విద్యార్థులను సర్వే ద్వారా గుర్తించామని తెలిపారు. ఈ విద్యార్థులకు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ సేవలు కూడా అందిన్నన్నామని ఆయన తెలియజేశారు. వారికి జాతీయ స్కాలర్షిప్ పోర్టల్ ద్వారా పారితోషకాలు కూడా అందిస్తున్నామన్నారు. జిల్లా విలీన విద్య సమన్వయకర్త ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్, స్టైఫండ్ అలవెన్స్, రీడర్ అలవెన్స్ వంటి ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నామని గత సంవత్సరం దాదాపు 560 మంది విద్యార్థులకు పంపించామని, దాదాపు 19 లక్షల వరకు వారికి మంజూరు అయిందని ఆయన తెలిపారు. మండల పరిధిలో దివ్యంగా విద్యార్థులకు భవిత కేంద్రాల ద్వారా అన్నీ సౌకర్యాలు అందిస్థున్నామని, ప్రతీ కేంద్రం లో విద్యార్థుల కోసం ఆయాలను కూడా నియమించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ డిచ్ విజయలక్ష్మి, డిఇఒ రవీందర్, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, కౌన్సిలర్ సలీం , ఆలింకో సభ్యులు జోనాథన్, శుభంకర్, ప్రకాష్ , జిల్లా సంక్షేమ అధికారి వైపి రమేష్ , మండల విద్యాధికారి శంకర్ యస్ జి ఎఫ్ సెక్రటరీ రమణారావు , ఎస్ ఆర్ జి దయానంద్ , ఐఆర్పిలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉప్పల్ అసెంబ్లీ సీటు కేటాయించాలి: కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, ఆగస్టు23 (ప్రజాపాలన ప్రతినిధి) :రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ కేటాయించాలని కోరుతూ బుధవారం గాంధీభవన్లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి దరఖాస్తు సమర్పించారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజలకు సేవలు అందిస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి మరియు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శిగా, గ్రేట్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా, పిసిసి సెక్రెటరీగా, పిసిసి జనరల్ సెక్రటరీగా, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, ఉప్పల్ నియోజకవర్గాల్లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని ఆయన తెలియజేశారు. అలాగే గత 20 సంవత్సరాలుగా మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి, అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి వారికి ట్రస్టు ద్వారా వేలాది మందికి సహాయ సహకారాలు అందించడం జరిగిందని ఆయన తెలియజేశారు. కావున వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ సీట్లు తనకే కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడల మల్లికార్జున్ గౌడ్, మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పులిపాక అంజయ్య, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ రఫీక్, టిపిసిసి మైనారిటీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జైన్, టిపిసిసి సభ్యులు వినోద్ ముదిరాజ్, టిపిసిసి మైనారిటీ జనరల్ సెక్రెటరీ షేక్ మదర్ వలి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనారిటీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్ ఆశు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ గణేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, బొట్టు రాజేష్, రాజ్యలక్ష్మి, నూకల ప్రభాకర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ నాయకురాలు లక్ష్మి, నెమలి అనిల్, మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, ఉప్పల్ అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కిషన్ నాయక్, ఉప్పల్ ఎస్సీ సెల్ చైర్మన్ హెచ్ఆర్ మోహన్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సాల్మన్ బాబు, మురళీకృష్ణ ముదిరాజ్, శ్యాం కుమార్, బి. ఎస్. రెడ్డి, లాజర్, ఎండి రిజ్వాన్, గోపాల్ యాదవ్, కాసుల సతీష్ గౌడ్, యువజన నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్, ఖదీర్, సందీప్ గౌడ్, మల్లికార్జున్, నవీన్, రాజేష్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, మల్లాపూర్ ఎస్టీ సెల్ చైర్మన్ మహేష్ నాయక్, మల్లేష్ యాదవ్, చందు యాదవ్, హీరాలాల్, నరసింహ ముదిరాజ్, కిరణ్, సురేష్, శ్రావణ్ కుమార్, పవన్ కుమార్ రెడ్డి, నిమ్మ సురేందర్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ మైనార్టీస్ చైర్మన్ గజ్జల రాజు, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాము నాయక్, శ్రీకాంత్ నాయక్, గొల్లూరి ప్రభాకర్, ఉప్పల్ నియోజకవర్గం బి బ్లాక్ మైనారిటీస్ వైస్ చైర్మన్ జహీరుద్దీన్, అమీర్, పవన్ సన్నీ గౌడ్, రాజ్ కుమార్ గౌడ్, భరత్ పాల్గొన్నారు.

# కెసిఆర్‌ని మళ్ళీ గెలిపిస్తే రాష్ట్రాన్ని అమ్మేస్తాడు

## కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి







చేవెళ్ల ఆగస్టు 23(ప్రజాపాలన) :కల్వకుంట్ల కుటుంబ నియంత పాలనకు చరమ గీతం పాడాలని కేంద్ర మంత్రి తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి,ఎంపీ బండి సంజయ్ అన్నారు. మండల కేంద్రంలో అసెంబ్లీ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జాతీయ కార్యదర్శి ఎంపీ బండి సంజయ్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ...కల్వకుంట్ల అవినీతి కుటుంబం గద్దెదించాలి. రాష్ట్ర ప్రజలు నియంత పాలనకు చరమగీతం పాడాలని రుణమాఫీ పేరుతో రైతులను ప్రభుత్వ భూములు అమ్మి సంక్షేమ పథకాలు అంటూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తు లక్షల కోట్లు కూడా పెట్టుకున్నారని అన్నారు. దళిత బంధులో బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఇచ్చుకొని 30 శాతం కమిషన్లు దండు కొన్నారని లిక్కర్ స్కాం నుండి ప్రజల దృష్టి మల్లించేందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు అంటూ డ్రామా చేశారన్నారు. ఉద్యోగులు వేయక విద్యార్థులు రోడ్డున పడ్డారన్నారు. పావుల వడ్డీ బీసీ బంద్ పేరుతో మహిళాను బీసీలను మోసం చేశారన్నారు. విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం నిదులివ్వక కల తప్పినయన్నారు. దేశంలోనే అత్యంత అవినీతి పార్టీ బిఆర్ఎస్ అని కాంగ్రెస్ మజ్లిస్ కలిసి ప్రజలను దోచుకుంటున్నరని అన్నారు.

**బండి సంజయ్ మాట్లాడుతూ...**

అంబేద్కర్ నడయాడిన నేలను మోడీ పంచామృతాలుగా తీర్చిదిద్దారన్నారు. కెసిఆర్ క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన వ్యక్తి అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం విజయశాంతి సుష్మ స్వరాజ్ పార్లమెంట్ లో పోరాడారన్నారు. కాంగ్రెస్ పార్టీ పోడు భూముల కోసం ఏనాడు పోరాడలేదని బిఆర్ఎస్ భూముల పట్టాలు ఓట్ల కోసమే అన్నారు. 317 జి ఒ బిజెపి పార్టీ పోరాడితే ప్రభుత్వం దిగొచ్చిందని తద్వారా ఉపాధ్యాయ ఎన్నికల్లో బిజెపి గెలిచిందన్నారు. 57శాతం ఉన్న బీసీలకు 23 సీట్లిచ్చి వారికీ అన్యాయం చేశారన్నారు. ఆర్టీసీ ఆస్తులు అమ్మెందుకు ఎంఐఎంతో కలిశారని ఆర్టీసీ కార్మికులకు న్యాయం జరగాలనే గవర్నర్ ఆలోచన అన్నారు. పాతబస్తీ బిజెపి అడ్డాఅన్నారు. పాతబస్తీ అంటే చార్మినార్ కాదని భాగ్యలక్ష్మి మాత టెంపుల్ అన్నారు.

**మాజీ మంత్రి కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...**

రాష్ట్రంలోనే బీజాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి అధ్వానమైన రోడ్డు ఇంకొకటి లేదని నేటికీ భూసేకరణ కాలేదని వంకర రోడ్ ను విస్తరిస్తున్నారన్నారు. చందన వెల్లి హైతాబాద్ గ్రామాలలో 1000 ఎకరాల భూమి తీసుకున్నారని రైతుకు 4 లక్షల ఇచ్చి కంపెనీదారులకు 10 లక్షల అమ్ముకున్నారన్నారు. సీతారాంపూర్ లో 1100 ఎకరాల గుడి భూములు గుంజుకున్నారన్నారు. మొయినాబాద్ మోతిలలో పేదలకు ఇచ్చిన ప్లాట్లుగుంజుకున్నారన్నారు. కేసీఆర్ రైతులకు అన్యాయం చేశారని కేసీఆర్ ను గద్దె దింపడానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి బిజెపి పార్టీని రాష్ట్రంలో నిలబెట్టడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్యే చంద్రప్ప, జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, వీరేందర్ గౌడ్ కంజుర్ల ప్రకాష్, కొప్పు భాషా, వర్రీ తులసి రామ్ విజయ్ కుమార్, విటల్, రమేష్ ప్రతాప్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాండురంగ రెడ్డి అనంతరెడ్డి కేశపల్లి వెంకటరాం రెడ్డి, కృష్ణ గౌడ్, పత్తి సత్యనారాయణ అశోక్ శ్రీనివాస్ యాదవ్ ప్రవీణ్ రెడ్డి కృష్ణమోహన్ శేఖర్ రెడ్డి, అభిలాష్ రంజిత్ అభిషేక్ మహేందర్ మల్ రెడ్డి కొంచెం శీను వివిధ బూత్ కమిటీల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణలో బీజేపీదే అధికారం

**లక్కింపూర్ ఎమ్మెల్యే మనబ్ డేఖ**




మేడిపల్లి, ఆగస్టు23 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రతి బీజేపీ కార్యకర్త ఎన్నికల ముందు 100 రోజులు కష్టపడితే తెలంగాణ రాష్ట్రంలో కచ్చితంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని అస్సాం రాష్ట్రం లక్కింపూర్ ఎమ్మెల్యే మనబ్ డేఖ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం చిల్కానగర్లోని మహంకాళి శైలజ కన్వెన్షన్లో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ అధ్యక్షతనలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అస్సాం రాష్ట్రం లక్కింపూర్ ఎమ్మెల్యే మనబ్ డేఖ మరియు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనబ్ డేఖ మాట్లాడుతూ ఎట్లాగైతే రైతు పంటని వేసేపుడు దుక్కి దున్ని ఇత్తులు వేసి పంట పండించడానికి మొదటి 15 నుంచి 20 రోజులు కష్టపడతాడో, అదేవిధంగా ప్రతి బిజెపి కార్యకర్త ఎన్నికల ముందు 100 రోజులు కష్టపడితే తెలంగాణ రాష్ట్రంలో కచ్చితంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని తెలియజేశారు. దానికి మీరంతా సంస్థగతంగా పార్టీని మరింత పటిష్టం చేసి, బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పై పోరాటం చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకట్రావు, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పద్మా రెడ్డి, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లాప్రగడ మహేష్, జిల్లా కార్యదర్శి అంబటి వెంకటాచలం, గొరిగే కృష్ణ, రావుల బాలకృష్ణ, డివిజన్ అధ్యక్షులు వినోద్, రమేష్ యాదవ్, నాదం, అనుముల మహేష్, గోనె శ్రీకాంత్, బండారు వెంకట్రావు, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లోకేష్ యాదవ్ కు ఘన సన్మానం..



వైరా, ఆగస్టు 23 (ప్రజా పాలన న్యూస్): ఓయూ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఇటీవల ఏఐసిసి నియమించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించినందుకుగాను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నేతలు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు మాట్లాడుతూలి..... లిలోకేష్ యాదవ్ బడుగు బలహీన వర్గాల కోసం, విద్యార్థిలి - లినిరుద్యోగుల సమస్యలపై నిరంతరంగా పోరాడిన వ్యక్తి, తెలంగాణ మలిదశ ఉద్యమానికిలి లినాయకత్వం వహించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన వ్యక్తిలి, లికాంగ్రెస్ పార్టీలో కూడా భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించిలి లిఉస్మానియా యూనివర్సిటీతో పాటు తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల, నిరుద్యోగుల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడాలని ఆకాంక్షించారు.

# బీజేపీ యువమోర్చా ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్‌గా గుమ్మిడేల్లి క్రాంతి కుమార్ నియామకం



మేడిపల్లి, ఆగస్టు23 (ప్రజాపాలన ప్రతినిధి): భారతీయ జనతా యువమోర్చా ఉప్పల్ నియోజకవర్గం కన్వీనర్ గాగుమ్మిడేల్లి క్రాంతి కుమార్ నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ చేతుల మీదుగా క్రాంతికుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవిలో నియమించినందుకు బీజేపీ పార్టీ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ పదవి రావడానికి సహకరించిన పార్టీ పెద్దలు గొర్రె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, శామీర్పేట ధర్మారెడ్డి, రావుల బాలకృష్ణ గౌడ్, రేవెల్లి రాజు, శిల్పారెడ్డి, డివిజన్ అధ్యక్షులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడాలి



శంకరపట్నం ఆగస్టు 23 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం తాహసిల్దార్ జోగినపల్లి అనుపమను బుధవారము తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్ ను ఎమ్మార్వో అభినందించారు. బడుగు బలహీన వర్గాల కోసం దళితుల అభ్యున్నతి దిశగా అంబేద్కర్ సంఘాలు పనిచేయాలని ఎమ్మార్వో సూచించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్లు లక్ష్మారెడ్డి, అరుణ, టి ఎ వై ఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి దేవునూరి కిష్టయ్య, సర్పంచులు బత్తుల మానస,దాసరపు భద్రయ్య, కొండ్ర రాజయ్య, అంబేద్కర్ వాదులు కనకం శంకర్, క్యాదాసి భాస్కర్ తధితరులు పాల్గొన్నారు.

# నారాయణ ఖేడ్‌లో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పనుల తనిఖీ

హైదరాబాద్ 23 ఆగస్టు ప్రజాపాలన: అసంపూర్తిగా ఉన్న నారాయణ్ ఖేడ్ నియోజకవర్గ పరిధిలోని రెండు పడక గదుల ఇల్ల నిర్మాణం పనులు.సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గ పరిధిలోని రెండు పడక గదుల ఇల్ల నిర్మాణం పనులు అసంపూర్తిగా ఉన్నాయి. కాంట్రాక్టర్ చేసిన పనికి బిల్స్ ఇవ్వడం లేదనే అభియోగం తో జిల్లా కలెక్టరేట్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి (డిపిఆర్ఇ) తుమ్మల పల్లి జగదీశ్వర్ మరియు హౌసింగ్ మేనేజర్ శ్రీనివాస్ రావు బృందం నారాయణ్ ఖేడ్



నియోజకవర్గం జుక్కల్ శివారు ప్రగతి లో ఉన్న రెండు పడక గదుల ఇల్ల నిర్మాణం పనులను తనిఖీ చేశారు. కాంట్రాక్టర్ సిద్దారెడ్డి 30 బ్లాకులు అంటే 360 ఇల్ల నిర్మాణం పనులకోసం 2018 వ సంవత్సరం జులై నెలలో ఒక సంవత్సర కాల పరిమితి తో అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. అంటే 2019 వ సంవత్సరం జులై మాసం లో పూర్తి చేయవలసి ఉంటుంది. ఇప్పటివరకు ఇల్ల నిర్మాణం పనులు పూర్తి చేయడం లేదని పలువురు నాయకులు ప్రజాప్రతినిధుల అభియోగం. 24 ఇండ్లలో ఇటుక కట్టడం అసంపూర్తిగా ఉన్నది. కొన్ని బ్లాకుల్లో లోపలి భాగంలో ప్లాస్టరింగ్ చేయలేదు.నీటి సరఫరా, శానిటరీ, ఎలక్ట్రికల్ , ఫ్లోరింగ్ మరియు వంటగది లో ప్లాట్ ఫాం, తదితర పనులు అసంపూర్తిగా ఉన్నాయని తనిఖీ బృందం గుర్తించడం జరిగింది. పారాపెట్ గోడ ఎత్తు పెంచాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. స్లాబ్ పైన ఇంపెరివియస్ ప్లాస్టరింగ్ కూడా చేయ లేదని గుర్తించారు. హెడ్ రూం నిర్మాణం తదితర పనులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. అగ్రిమెంట్ కాల పరిమితి పూర్తి అయిపోయింది. అగ్రిమెంట్ ప్రకారం అన్ని పనులు పూర్తి చేసినట్లైతే మిగిలిన బిల్లు పంపించడం జరిగుతుందనే సమాచారం. జుక్కల్ శివారు ప్రాంతంలోని రెండు పడక గదుల ఇల్ల నిర్మాణం పనులను పూర్తి చేసి లబ్ధి దారులకు అందించాలని ప్రజాప్రతినిధులు నాయకులు కోరుతున్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మధిర ఎర్రుపాలెం ఆగస్టు 23 ప్రజాపాలన ప్రతినిధిఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరంతర సేవకుడు పట్టు వదలని విక్రమార్కుడు శిష్యుడుగా మంచి గుర్తింపు తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి 41వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల కాంగ్రెస్ కమిటీ. కాంగ్రెస్ పార్టీ కోసం ప్రజల కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి, లీడర్ బట్టి విక్రమార్క నమ్మిన బంటు గత తొమ్మిది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి అయినా వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్నికోరుకుంటూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు అభిమానులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

## మధిరలో తుమ్మలకు మద్దతుగా ముఖ్య అనుచరులు సమావేశం





మధిర ఆగస్టు 23 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు మధిరలో తుమ్మల మద్దతుగా ముఖ్య అనుచరు డు చెరుకురు నాగార్జున నివాసంలో పు తుంబాకశ్రీకృష్ణ ప్రసాద్ మొండితోక సుధాకర్ రావులి ఆధ్వర్యంలో మాజీ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తీసుకునే నిర్ణయాన్ని భవిష్యత్ కార్యాచరణ పై తన అనుచర ఘనం భేటీ అయినారు రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీ సీటు దక్కనందుకు తీవ్ర అసంతృప్తి వ్యక్తపరిచారు 2014 నుండి టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేసి జిల్లాను అభివృద్ధి పథంలోనికి ముందుకు తీసుకువెళ్లి మచ్చుకైనా మచ్చలేని మహా నాయకుడుగా ఎదిగే జిల్లా ప్రజల్లో తనదైన ముద్ర వేసుకొని అభివృద్ధి ప్రదాతగా నిలిచి న వ్యక్తికి పార్టీలో సముచిత స్థానం దక్కకపోవటం నియోజకవర్గ ప్రజలతో పాటు జిల్లా వ్యాప్తంగా అసంతృప్తి జ్వాలలు లేస్తున్నాయి తుమ్మలనాగేశ్వరావు వెంటే మేము అని ప్రతిజ్ఞ చేశారు. భవిష్యత్ కార్యాచరణ పై తుమ్మల అనుచరులు అభిమానులుతో త్వరలోనే మధిర నియోజకవర్గం స్థాయిలో భారీ ఎత్తున సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారుఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మాదల రామారావు గద్దల కిరణ్ చటారి ప్రసాద్ ఎస్సీ కాలనీ యూత్ కాలనీ పెద్దలు స్వామి కొమ్ము పలువురు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు

## బీసీ బందు రావడంతో కేసీఆర్‌కు అభినందనలు తెలిపిన బిసిలు



ఇబ్రహీంపట్నం ఆగస్టు 23 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర బిఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ బిసి బంధు ప్రవేశం పెట్టడం జరిగిందో దానికి ఊరురా ప్రజలందరూ బ్రహ్మరథం పడుతూ ప్రజలు అందరూ సంతోషం వ్యక్తం చేయడం జరిగింది . అలాగే చిత్తాపూర్ గ్రామానికి ముగ్గురికి బీసీ బందు రావడంతో మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అలాగే తిరిగి గెలిచేది కూడా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అని ఏర్పుల చంద్రయ్య పేర్కొనడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో చెక్కులను అందుకున్న వారు దండేడ్కర్ బాలాజీ, దండుగల రమేష్ , నాంపల్లి రజిత , కు ఈరోజు మన ప్రియతమ నేత ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి బిసి బందు చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య ,అలాగే చిత్తాపూర్ గ్రామ సర్పంచ్ బొడ్డు నాగరాజుగౌడ్ ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ఏర్పుల శ్రీను , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సడిమెల యాదగిరి, టిఆర్ఎస్వి అధ్యక్షుడు ఎరుపుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల బాంధవుడు కేసీఆర్: చీరాల రమేష్



ఇబ్రహీంపట్నంలో ఆగస్టు 23 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని కుల వృత్తులను బలోపేతం చేస్తూ 1.00000 ఆర్థిక అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి సబ్బండ వర్గాల హర్షం వ్యక్తం చేస్తున్నారు నియోజకవర్గ అభివృద్ధి ద్యేయాగ పనిచేస్తూ నియోజకవర్గ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి బీసీ బంధు ఇచ్చి బంధావుడు అయ్యాడు ఈకార్యక్రమంలో పాల్గొన్నా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చెర్మాన్ ఏర్పుల చంద్రయ్య మంచాల మండల్ ఎంపీపీ నర్మద లచ్చిరామ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీ పాషా మంచాల మండల్ యూత్ ప్రెసిడెంట్ బద్రినాథ్ గుప్తా మంచాల మండల్ బీఆర్ఎస్వి ప్రచార కార్యదర్శి చిందం జంగయ్య ఆర్ఎస్వి ఆరుట్ల గ్రామ ప్రెసిడెంట్ రామ్ బీ ఆర్ ఎస్ నాయకులు మంకు వినోద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖమ్మంఅన్నం ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం: పారుపల్లి భాస్కరరావు



మధిర ఆగస్టు 23 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావు, వృద్ధులు, అనాధలు, వికలాంగులకు రక్షణ, పోషణ కల్పిసస్తూ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, అనాథ శవాల అంత్యక్రియలకు, పోలీస్ శాఖ వారికి సైతం రాత్రనక, పగలక అందిస్తున్న సేవలు అనితర సాధ్యమని, రైల్వే సబ్ ఇన్స్పెక్టర్ పారుపల్లి భాస్కర్ రావు కొనియాడారు. మధిర రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి, అన్నం ఫౌండేషన్ కు విరాళంగా ఇస్తున్న 200 కిలోల బియ్యం, స్వీకరించటానికి మధిర వచ్చిన ప్రముఖ సంఘ సేవకుడు అన్నం శ్రీనివాసరావుని యెస్.ఐ. భాస్కరరావు చేతుల మీదుగా శాలువా తో ఘనంగా సత్కరింప చేసి, బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎమ్.డి.ఓ. మాధవరపు నాగేశ్వరరావు, ఔట్ పోస్ట్ సిబ్బంది, చంటి పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో షుగర్ బిపి మందులు పంపిణీ




మధిర రూరల్ ఆగస్టు 23 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి పిహెచ్సి లో గ్రామాల్లో పారా మెడికల్ సిబ్బంది వద్ద అసంక్రామికవ్యాదులు ఐన నాన్ కమ్యూనికబుల్ డిసి జెస్ షుగర్ బిపి మొదలుగు వ్యాదులకు పిహెచ్సి దెందుకూరు మరియు దీని పరిధి లోని అన్ని హెల్త్ సెంటర్ లో ఉచితంగా మందులు గ్లీ పి మైడ్ మరియు మీటఫర్మిన్ అదే విధంగా బిపి కి టె లి మిస్టర్. అంలో దోపిన్ నీఫీడిఫిన్ అటెన్ లాల్ టాబ్లెట్ ప్రజలకు అందు బాటులో ఉన్నాయని డా. పృథ్వి తెలియ పరిచి బుధవారం ఉదయం పీహెచ్ సి లో డైలీ సీనియర్ సిటిజెన్ మరియు షుగర్ బిపి వున్న వారికి ప్రత్యేక ఎన్ సి డి క్యాంపు ఏర్పాటు చేసి ఉచిత ముగా వైద్య పరీక్షలు చేసి తగిన మందులు అందుబాటు లో వున్నాయి అని వివరించారు. పీహెచ్ సి పరిధిలో షుగర్ బిపి గుండె జబ్బులు క్యాన్సర్ మొదలగు వ్యాదులు వున్న వారిని పీహెచ్ సి ఎన్ సి డి నోడల్ అధికారిణి ఆర్ వి సుబ్బలక్ష్మి పారా మెడికల్ సిబ్బంది ద్వారా డేటా సేకరించి వారికి నెల నెల రోజు వారి మందులు వాడే వివరాలు పేషెంట్ యెక్క సంపూర్ణ డేటా ఆన్ లైన్ చేయించి జిల్లా కార్య లయానికి పంపిస్తున్నరు. గ్రామాల్లో పట్టణాల్లో షుగర్ బిపి క్యాంపులు ఏర్పాటు చేసి సంపూర్ణ అవగాహన పరుస్తున్నారు. కార్యక్రమం లో పీహెచ్ సి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మైనంపల్లి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన టి. హెచ్. ఆర్. సేవా స్పూర్తి నాయకులు



మంచిర్యాల టౌన్, ఆగష్టు 23, ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు మీద మైనంపల్లి హనుమంత రావు చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం రోజు టి. హెచ్. ఆర్. సేవా స్ఫూర్తి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాళ్ల బండి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐ బి చౌరస్తాలో మైనంపల్లి హనుమంతరావు దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో అహర్నిశలు కష్టపడుతున్న తన్నీరు హరీష్ రావు మీద చేసినటువంటి వాక్యాలను ఖండిస్తూ మైనంపల్లి హనుమంత రావు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని మరొకసారి ఇటువంటి వాక్యాలు ఎవరైనా చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా హరీష్ అభిమానులు వారిని అడుగడుగున అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరవింద్ ఫిరోజ్ సంజీవ్ శ్రీను వంశీ జితిన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు..



తల్లాడ, ఆగస్టు 23 (ప్రజాపాలన న్యూస్ ): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గోవిందు మోహన్ రావు, మమత దంపతుల కుమార్తెలు అన్విత, భవిత శ్రీ ఓనీల అలంకరణ వేడుక కార్యక్రమం బుధవారం మహాలక్ష్మి అమ్మవారి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై వారికి అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు వడ్డే రామారావు, సీనియర్ నాయకులు కాపా రామారావు, దమ్మాలపాటి ప్రకాష్ రావు, లచ్చిరెడ్డి, అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, పొన్నం కృష్ణయ్య, సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి నూతన గృహ సముదాయాలు నిర్మించాలి: టిడిపి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీకి వినతి



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 23 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ సిబ్బందికి అన్ని వసతులతో కూడిన గృహ సముదాయాలను నిర్మించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన తర్వాత ఒక్కసారిగా పోలీస్ సిబ్బంది పెరగడం, చాలాసంవత్సరాల క్రితం నిర్మించిన పోలీస్ గృహ సముదాయాలు స్థితిలావస్థకు చేయడంతో, ఉండడానికి అనుగుణంగా లేవని అన్నారు. కొంతమంది పోలీస్ సిబ్బంది అద్దె ఇండ్లలో ఉంటూ కిరాయిలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాధ్యమైనంత త్వరలో సిబ్బందికి అన్ని వసతులతో కూడిన గృహ సముదాయాన్ని నిర్మించాలని జిల్లా ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పెరుగు ఆత్మారాం, తెలుగుదేశం పార్టీ నాయకులు రాచ బత్తుల మల్లికార్జున్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల్కర్ సాయిరాం, రాష్ట్ర కార్యదర్శి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బండారి లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ మార్వాడీలు నాయకులు





మేడిపల్లి, ఆగస్టు23 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డినిసైనిక్ పూరిలోని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైనందుకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఏఎస్ రావు నగర్, కాప్రా, నాచారం డివిజన్లు బీఆర్ఎస్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, సుడుగు మహేందర్ రెడ్డి, ముత్యం రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల ముఖ్య నాయకులు మరియు మార్వాడీ సంఘం ప్రతినిధులు మీర్ పేట్ హౌసింగ్ బోర్డు కాలనీ మర్వాడి నాయకులు బాలు లాల్,కిషన్ సింగ్, నెమరాన్, మోతిజి తదితరులు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ ఉప్పల్ అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అనను ప్రకటించడం అభినందనీయమని, అన్ని వివాదాలు అన్ని పక్కన పెట్టి అందరూ కలిసికట్టుగా పని చేసి మరోసారి ఉప్పల్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, సీనియర్ నాయకులు బేతాళ బాలరాజు, ఏనుగు సీతారం రెడ్డి, మురళి పంతులు, శోభ రాణి,తెలంగాణ పద్మ, నాగపూరి రాజు, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

## “లియో” లో క్రేజీ ఇంటర్వెల్ బ్లాక్.!



ఇళయ దళపతి విజయ్ జోసెఫ్ హీరోగా త్రిష హీరోయిన్ గా దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన భారీ చిత్రం “లియో” కోసం అందరికీ తెలిసిందే. సెన్సేషనల్ హైప్ లో ఉన్న ఈ చిత్రాన్ని అయితే మేకర్స్ కంప్లీట్ చేసి ఇప్పుడు పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉండగా ఈ చిత్రం నుంచి ఒకో అప్డేట్ తో మేకర్స్ భారీ హైప్ ని పెంచుతున్నారు.ఇక ఈ చిత్రంలో లేటెస్ట్ గా ఇంటర్వెల్ బ్లాక్ కి సంబంధించి క్రేజీ న్యూస్ బయటకి వచ్చింది. ఈ చిత్రం ఇంటర్వెల్ బ్యాంగ్ 8 నుంచి 9 నిమిషాల పాటుగా నాన్ స్టాప్ ర్యాంప్ లెవెల్లో ఉంటుందట. దీనిని స్వయంగా ఈ చిత్ర నిర్మాతే కంప్లీట్ చేశారు. మరి ఇంటర్వెల్ బ్యాంగ్స్ ఇవ్వడంలో లోకేష్ కనగరాజ్ కి స్పెషల్ మార్క్ ఉంది. ఇక ఈ లియో లో ఏ లెవెల్ లో ఉంటుందో చూడాల్సిందే. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందించగా 7 స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహించారు.

## ‘భగవంత్ కేసరి’ ఫస్ట్ సాంగ్ రిలీజ్ పై ఇంట్రెస్టింగ్ బజ్




టాలీవుడ్ నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా తెరకెక్కుతున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ భగవంత్ కేసరి. అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ మూవీ నుండి ఇటీవల రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ టీజర్ అందరినీ ఆకట్టుకుని మూవీ పై భారీ అంచనాలు ఏర్పరిచాయి. యువ నటి శ్రీలీల కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీ నుండి ఫస్ట్ సాంగ్ రిలీజ్ పై ప్రస్తుతం టాలీవుడ్ లో ఒక ఇంట్రెస్టింగ్ బజ్ వైరల్ అవుతోంది. దాని ప్రకారం ఈ మూవీలో గణేష్ ఉత్సవాల నేపథ్యంలో సాగే ఫస్ట్ సాంగ్ ని ఆగష్టు 31న లేదా సెప్టెంబర్ 1న విడుదల చేసేందుకు ప్లాన్ చేశారట మేకర్స్. అలానే భగవంత్ కేసరి మూవీలో మొత్తం నాలుగు సాంగ్స్ ఉండగా వాటితో పాటు బీజీఎమ్ ని కూడా మ్యూజిక్ డైరెక్టర్ థమన్ అదరగొట్టినట్లు టాక్. కాగా అతి త్వరలో ఫస్ట్ సాంగ్ రిలీజ్ పై మేకర్స్ నుండి అఫీషియల్ గా అనౌన్స్ మెంట్ రానుంది. ఇక భగవంత్ కేసరి మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి అక్టోబర్ 19న గ్రాండ్ గా ఆడియన్స్ ముందుకి తీసుకురానున్నారు.

# మెగా 157.. బడ్జెట్ ఆ రేంజ్ లోనే!






మెగాస్టార్ చిరంజీవి తన 157వ సినిమాని వశిష్ఠ మల్లిడి దర్శకత్వంలో చేయబోతున్నట్లు అధికారికంగా పోస్టర్ తో ఎనౌన్స్ చేశారు. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మించబోతోంది. సోషియో ఫాంటసీ కథతో ఈ చిత్రాన్ని చిరంజీవి చేయబోతున్నారు. చివరిగా ఇలాంటి దైవిక కాన్సెప్ట్ తో మెగాస్టార్ అంజి మూవీ చేశారు. అయితే ఆ సినిమా రిలీజ్ టైమింగ్ ఇష్యూ, అలాగే చాలా సంవత్సరాల పాటు ఆగిపోయి రిలీజ్ కావడంతో పెద్దగా సక్సెస్ కాలేదు. అయితే అంజి సినిమా ఈ జెనరేషన్ లో చూసిన వారికి బాగా కనెక్ట్ అవుతుంది. సూపర్ నేచురల్ పవర్స్ బ్యాక్ డ్రాప్ లో ఆ మూవీ కథ ఉంటుంది. అప్పట్లోనే అద్భుతమైన గ్రాఫిక్స్ మాయాజాలంతో అంజి సినిమాని ఆవిష్కరించారు. మరల ఇన్నేళ్ల తర్వాత సోషియో ఫాంటసీ కథకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. బింబిసారాతో సూపర్ హిట్ కొట్టిన వశిష్ఠ మల్లిడి చిరంజీవిని మెప్పించి సెట్స్ పైకి ప్రాజెక్ట్ తీసుకొని వెళ్తున్నారు. యూవీ క్రియేషన్స్ ఇప్పటి వరకు భారీ బడ్జెట్ సినిమాలు అన్ని ప్రభాస్ తోనే చేశాయి. రన్ రాజా రన్ సినిమాతో ప్రొడక్షన్ లోకి అడుగుపెట్టిన యూవీ తరువాత ప్రభాస్ తో మిర్చి, సాహో, రాధేశ్యామ్ సినిమాలు నిర్మించింది. ఒక్క రాధేశ్యామ్ తప్ప మిగిలిన రెండు లాభాలు తెచ్చి పెట్టాయి. ప్రస్తుతం మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాని ఈ బ్యానర్ ప్రేక్షకులకి అందిస్తోంది. ట్రైలర్ ఇంట్రెస్టింగ్ ఇప్పుడు మెగాస్టార్ 157వ సినిమాని అఫీషియల్ గా ఎనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి 120 కోట్ల వరకు బడ్జెట్ పెడుతున్నారంట. ఒక దర్శకుడికే 10 కోట్ల వరకు రెమ్యునరేషన్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. మెగాస్టార్ కూడా 50 నుంచి 60 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు. మిగిలింది ఇతర నటీనటులు, టెక్నీషియన్స్ తో పాటు మూవీ కోసం స్పెండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ తర్వాత యూవీ ఈ స్థాయిలో బడ్జెట్ మెగాస్టార్ చిరంజీవి మీద మాత్రమే పెడుతున్నారు. కంప్లీట్ కొత్త కాన్సెప్ట్ తో వస్తోన్న మూవీ కావడం, పాన్ ఇండియా లెవల్ లో తెరకెక్కుతూ ఉండటం కచ్చితంగా సినిమా ఈజీగా పెట్టిన పెట్టుబడి రిలీజ్ కి ముందే కలెక్ట్ చేసేస్తుందని భావిస్తున్నారు.

# ఇన్నాళ్ళకు పవర్ఫుల్ లైనప్ లో సూర్య



కోలీవుడ్ లో స్టార్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న యాక్టర్ సూర్య. రజినీకాంత్, కమల్ హాసన్, తర్వాత తెలుగులో ఎక్కువ ఫేమ్ ఉన్న కోలీవుడ్ స్టార్ అంటే సూర్య అని చెప్పాలి. అతని మూవీ తమిళంలో హిట్ అయితే తెలుగులో కూడా కచ్చితంగా హిట్ టాక్ సొంతం చేసుకుంటుంది. సూర్య నుంచి చివరిగా వచ్చిన సూరరైపోట్రు ఆకాశం నీ హద్దురాగా తెలుగులో వచ్చి సూపర్ హిట్ అయ్యింది. జై భీమ్ సినిమా అయితే తమిళంలో ఏ స్థాయిలో హిట్ అయ్యిందో తెలియదు కానీ తెలుగు ఆడియన్స్ ని బాగా నచ్చేసింది. అయితే ఈ రెండు సినిమాలో ఓటీటీలో రిలీజ్ కావడంతో వాటి సక్సెస్ ని ఫ్యాన్స్ ఎంజాయ్ చేయలేకపోయారు. తరువాత పాండిరాజ్ దర్శకత్వంలో చేసిన ET ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. ప్రస్తుతం శివ దర్శకత్వంలో పాన్ ఇండియా లెవల్ లో కంగువ మూవీ చేస్తున్నారు. దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా ఉంటుందనే టాక్ వినిపిస్తోంది. ఈ మూవీ కంప్లీట్ అయిన తర్వాత సుధా కొంగర దర్శకత్వంలో ఒక సినిమా చేయనున్నారు. అలాగే వెట్రిమారన్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ ని ఇప్పటికే ఎనౌన్స్ చేశారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రోలెక్స్ పాత్రతో ఒక సినిమాని చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. ఈ మూవీ పాన్ ఇండియా లెవల్ లోనే తెరకెక్కనుంది. అలాగే టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ చందూ మొండేటితో ఒక సూపర్ పవర్స్ తో మైథలాజికల్ ఫిక్షన్ మూవీ ఒకటి చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇలా నెక్స్ట్ చేయబోయే సినిమాలు అన్ని కూడా ఒకదానికి మించి మరొకటి అనే విధంగా ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్స్ లైన్ అప్ చూస్తుంటే పాన్ లెవల్ లో సూర్య తనని తాను గ్రాండ్ గా ఎస్టాబ్లిష్ చేసుకునే ఛాన్స్ ఉందనే మాట వినిపిస్తోంది. ఇప్పటికే విక్రమ్ తో కమల్ హాసన్, జైలర్ తో రజినీకాంత్, ఇప్పుడు లియోతో విజయ్ పాన్ ఇండియా ఇమేజ్ లోకి వచ్చారు. ఇక సూర్య కూడా తన నెక్స్ట్ లైన్ అప్ సినిమాలతో ఈ జాబితాలోకి కోలీవుడ్ నుంచి రాబోతున్నాడని గట్టిగా చెప్పొచ్చు.

# హీరోయిన్స్ లేరు.. యంగ్ హీరోల సోలో ఫైట్





ప్రస్తుతం టాలీవుడ్ లో యంగ్ హీరోలలో కొంతమంది క్రియేటివ్ వేలో తమ సినిమాలని ప్రమోట్ చేసుకుంటూ మార్కెట్ లోకిబలంగా వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. అలా వెళ్లే వారిలో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ముందుంటాడు. తాను ఏ సినిమా చేస్తే ఆ మూవీలో హీరో క్యారెక్టర్ ఆటిట్యూడ్ ని రిలీజ్ వరకు మెయింటేన్ చేస్తూ మూవీకి హైప్ తీసుకొస్తాడు. ఈ స్ట్రాటజీ టాలీవుడ్ లో బాగా వర్క్ అవుట్ అయ్యింది. ఇప్పుడు ఖుషి చిత్రానికి కూడా దానినే కొనసాగిస్తున్నారు. అలాగే మరో యంగ్ హీరో నవీన్ పొలిశెట్టి అయితే తన కామిక్ ఆటిట్యూడ్ తో సెటైర్స్ వేస్తూ, ఫన్నీ ఇమిటేషన్స్ తో ప్రమోషన్స్ చేస్తూ ఉంటారు. మంచి ఎంటర్టైనర్ గా అందరూ నవీన్ కి రిసీవ్ చేసుకుంటూ ఉంటారు. సినిమాని మార్కెట్ చేయడానికి కొన్ని ప్రమోషనల్ వీడియోలు కూడా రిలీజ్ చేస్తూ ఉంటారు. నవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి మూవీ సెప్టెంబర్ 7న రిలీజ్ కాబోతోంది. విచిత్రం ఏంటంటే ఈ ఇద్దరు హీరోలు హీరోయిన్స్ లేకుండానే తమ సినిమాలని ప్రమోట్ చేసుకుంటున్నారు. సమంత అనారోగ్య కారణాలు చూపించి ఖుషి మూవీ ప్రమోషన్స్ నుంచి తప్పుకుంది. యూఎస్ లో మెడికేషన్ కోసం వెళ్ళిపోయింది. దీంతో విజయ్ అంతా తానై ఖుషి సినిమాని ప్రమోట్ చేస్తున్నారు. నవీన్ పొలిశెట్టి కూడా మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాని తానే బలంగా ప్రమోట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అనుష్క ప్రమోషన్స్ కి అటెండ్ కాలేదు. కారణం తెలియదు కానీ వచ్చే అవకాశం కూడా లేదని తెలుస్తోంది. అందుకే సినిమాను తన భుజాలపై వేసుకొని ప్రేక్షకులకి చేరువ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సినిమాతో మరో బ్లాక్ బస్టర్ ని తన ఖాతాలో వేసుకోవాలని కష్టపడుతున్నాడు.

మొత్తానికి యంగ్ హీరోలు ఇద్దరు కూడా సీనియర్ హీరోయిన్స్ తో జత కట్టామని సంతోషించారు. అయితే అంత పెద్ద కో స్టార్స్ ఉన్న కూడా తామే సినిమాని ప్రమోట్ చేసుకోవాల్సి వస్తుంది. కనీసం సినిమా ప్రమోషన్ లో కాస్త సహకారం కూడా వారి నుంచి దొరకడం లేదని టాలీవుడ్ సర్కిల్ లో చెప్పుకుంటున్నారు.

# సెన్సార్ కంప్లీట్ చేసుకున్న “కింగ్ ఆఫ్ కొత్త”




మోలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో దుల్కర్ సల్మాన్ హీరోగా ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్ గా దర్శకుడు అభిలాష్ జోషి తెరకెక్కించిన భారీ చిత్రం “కింగ్ ఆఫ్ కొత్త” కోసం తెలిసిందే. మరి దుల్కర్ సల్మాన్ కెరీర్ లోనే భారీ చిత్రంగా తెరకెక్కించిన ఈ చిత్రాన్ని అయితే పాన్ ఇండియా లెవెల్లో ప్లాన్ చేసారు. ఇక మన తెలుగులో కూడా ఈ చిత్రానికి మంచి ప్రమోషన్స్ చేస్తూ డీసెంట్ బజ్ ని అందుకున్న మేకర్స్ ఇప్పుడు తెలుగు వెర్షన్ లో సెన్సార్ ని కంప్లీట్ చేసుకున్నారు.ఇక మన తెలుగులో అయితే ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ని సెన్సార్ బోర్డు వారు అందించారు. దీనితో మొత్తానికి అన్ని పనులు కంప్లీట్ చేసుకొని ఈ చిత్రం ఇప్పుడు రిలీజ్ కి రాబోతుంది. ఇక ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందించగా ఈ4 మూవీస్ మరియు జీ స్టూడియోస్ వారు సంయుక్తంగా భారీ బడ్జెట్ తో ఓ పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా అయితే దీనిని తెరకెక్కించారు.

జై భీమ్
మీరేంతో మీకంత - మేమేంతో మాకంత
రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన
ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు
అందువల్ల
అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే...
అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన
రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా
విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల
తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న
1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు
మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com
వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?
శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part ‘A’), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989